జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్

బుధవారం 12, జూన్ 2024



## CBN ప్రమాణ స్వీకార మహోత్సవ శుభాకాంక్షలు



ఆంధ్రరాష్ట్ర పునర్నిర్మాణం కోసం.. అమరావతి కోసం..
పోలవరం కోసం... తెలుగు ప్రజల అభివృద్ధి కోసం...
నేడు నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తున్న
మన తెలుగు వెలుగు మాన్యశ్రీ
గౌ॥ శ్రీ **నారా చంద్రబాబు నాయుడు** గారికి
మా హార్ధిక శుభాకాంక్షలు..

మీ
బోడేపూడి సుబ్బారావు MD
మార్తి సుబ్రమణ్యం Editor
మహానాడు మీడియా



జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 12, జూన్ 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

## వి'చిత్రం'

టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు.. 151 సీట్లు సాధించిన వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ సర్కారును భూస్థాపితం చేసి, గద్దెనెక్కిన సందర్భంలో సోషల్‌మీడియాలో నెటిజన్లు పెట్టిన విచిత్రమైన ఫొటో ఇది. చంద్రబాబు నాయుడు వెనుక జగన్, బిళ్లభటుడి అవతారమెత్తినట్లున్న ఈ ఫొటో అందరినీ ఆకర్షిస్తోంది. ఈ ఫొటో ఇప్పుడు సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది.





- ప్రజలు ఇచ్చిన తీర్పు అధికారం కాదు... ఉన్నతమైన బాధ్యత
- 93 శాతం సీట్లు, 57 శాతం ఓట్లతో విజయం గతంలో ఎప్పుడూ లేదు
- ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెడదాం.... తెలుగు జాతిని నెంబర్-1 చేద్దాం
- కూల్చివేతలకు, కక్షసాధింపులకు మా ప్రభుత్వంలో చోటు లేదు
- అలా అని తప్పు చేసిన వాళ్లను వదిలేది లేదు.. చట్టప్రకారం శిక్షిస్తాం
- సీఎం పర్యటనలు ఉంటే పరదాలు కట్టడం... షాపులు మూసేయడం... చెట్లు నరికేయడం ఉండదు
- కూటమికి ఘనవిజయాన్ని అందించిన ప్రజలకు శిరసువంచి నమస్కరిస్తున్నా..
- టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు

# ఇక ప్రజా పరిపాలన...
# ప్రతి అడుగు ప్రజలకోసమే

**అమరావతి,మహానాడు:** రాష్ట్రంలో రేపటి నుంచి ప్రజాపాలన సాగుతుందని....ప్రతి నిర్ణయం...ప్రతి అడుగు ప్రజల కోసమే ఉంటుందని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రజావేదికలా కూల్చివేతలు, మూడు రాజధానుల పేరుతో ఆటలు ప్రజా ప్రభుత్వంలో ఉండవని ఉద్ఘాటించారు. బాధ్యతాయుతమైన, ఒక పాజిటివ్ గవర్నమెంట్ ఉంటుందని చంద్రబాబు అన్నారు. ప్రజలు తమకు ఇచ్చింది అధికారం కాదని...అత్యున్నతమైన బాధ్యత అని పేర్కొన్నారు. అశాంతికి తావు లేకుండా రాష్ట్రంలో పాలన ఉంటుందన్నారు.

విజయవాడలోని ఏ కనెక్షన్‌లో మంగళ వారం జరిగిన కూటమి ఎమ్మెల్యేల సమా వేశంలో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, పురంధరేశ్వరి పాల్గొన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు పేరును పవన్ కళ్యాణ్ ప్రతిపాదించగా పురంధరేశ్వరి, అచ్చెన్నాయుడు బలపరిచారు. దీనికి కూటమి ఎమ్మెల్యేలంతా ఆమోదం తెలిపారు.

అనంతరం చంద్రబాబు నాయుడు మాట్లా డుతూ... "నేను చాలా ఎన్నికలు చూశానుకానీ ఈ ఎన్నికల్లో ప్రజలు రాష్ట్ర చరిత్రలో లేని విధంగా తీర్పు ఇచ్చారు. ప్రజలు ఇచ్చిన తీర్పును నిలబెట్టుకునే బాధ్యత మనందరిపై ఉంది. కూటమికి ఘన విజయాన్ని అందించిన ప్రజలకుశిరసువంచి పాదాభివందనం చేస్తున్నా. ప్రమాదంలో ఉన్న రాష్ట్రాన్ని కాపాడుకోవాడానికి ప్రజలు చొరవ చూపారు.

ప్రజలు గెలవాలి. రాష్ట్రం నిలవాలి అనేది మన లక్ష్యమని ఎన్నికల ముందు ప్రచారం చేశాం. ప్రజలు గెలిచారు...రాష్ట్రాన్ని నిలబెట్టా ల్సిన బాధ్యత మనపై ఉంది. అరాచక, విధ్వంస కర పాలనను ఐదేళ్లు ప్రజలు భరించారు. మూడు పార్టీలు అత్యున్నత ఆశయాలతో పొత్తు పెట్టుకున్నాయి. ఎన్నోసార్లు కలయిక జరిగిన ప్పటికీ ఇప్పటి పొత్తును నూటికి నూరు శాతం కార్యకర్తలు, నేతలు స్వాగతించి సమిష్టిగా పని చేశారు. కూటమి విజయానికి కష్టపడ్డ మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలను మనస్ఫూర్తిగా అభినందిస్తూ కృతజ్ఞతలు తెలుపుతున్నా" అని చంద్రబాబు అన్నారు.

### ప్రజలు పెట్టుకున్న నమ్మకంతోనే ఇంతటి విజయం

"1994లో జరిగిన ఎన్నికలు ఏకపక్షంగా జరిగినప్పటికీ ఇన్ని ఓట్లు, సీట్లు రాలేదు. ఈ ఎన్నికల్లో మనం ఓడిపోయింది కేవలం 11 సీట్లలో మాత్రమే. 93 శాతం స్ట్రైక్ రేట్ తో 57 శాతం ఓట్లను కూటమి సాధించింది. ఇది గెలుపు మాత్రమే కాదు...మనపై ఉన్న బాధ్యత. శ్రీకాకుళం, విశాఖపట్నం, అనకాపల్లి, అమలాపురం, ఏలూరు, రాజమండ్రి, మచిలీ పట్నం, కృష్ణా, గుంటూరు, నరసరావుపేట, నెల్లూరు, అనంతపురం, హిందూపురం, చిత్తూరు, నంద్యాల పార్లమెంట్ స్థానాల పరిధిలో కూటమి క్లీన్ స్వీప్ చేసింది.

జనసేన 21 సీట్లలో పోటీ చేసి 21 స్థానాలనూ గెలించింది. బీజేపీ 10 స్థానాల్లో పోటీ చేస్తే 8 చోట్ల విజయం సాధించింది. ప్రజలు మనల్ని ఆశీర్వదించి గెలిపించారు. మనకు ఇలాంటి విజయం...ఇంతటి సంతోషం ఎప్పుడూ లేదు. దీనికి కారణం ప్రజలు మనపై పెట్టుకన్న నమ్మకం. 95 వేల ఓట్ల మెజార్టీతో గాజువాకలో టీడీపీని గెలిపించారు. ఫలితాలతో ఏపీ ప్రతిష్ట, గౌరవం పెరిగింది. ఏ స్థానాన్ని ఏ అభ్యర్థికి కేటాంచాలో నిర్ణయించి గెలుపే ధ్యేయంగా సీట్లు కేటాయించాం." అని చంద్ర బాబు వివరించారు.

### కష్టకాలంలో పవన్ కళ్యాణ్ మద్దతు ఎప్పుడూ మర్చిపోలేను

"అక్రమ కేసులతో నన్ను జైల్లో పెట్టినప్పుడు పవన్ కళ్యాన్ ఇచ్చిన మద్దతును ఎప్పుడూ మరిచిపోను. నేను రాజమండ్రి జైల్లో ఉన్నప్పుడు నన్ను పరామర్శించారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదని గతంలో చెప్పినప్పటికీ జైల్లో నన్ను కలిసిన అనంతరం పొత్తు ప్రకటించారు. మూడు పార్టీలు కలిసి పోటీ చేసేందుకు చొరవ తీసు కున్నారు. ఎన్నికల సమయంలో ధర్మవరంలో పర్యటించిన అమిత్ షా వైసీపీ ప్రభుత్వ అవినీతిని ఎండగట్టడంతో పాటు ఏపీకి ఏం అవసరమో చెప్పారు. దీంతో ప్రజల్లో ఒక ఆలోచన మొదలైంది. కూటమిపై నమ్మకం పెరిగింది.

చిలకలూరిపేట, రాజమండ్రి, అనకాపల్లి, రాజంపేట సభలతో పాటు విజయవాడ రోడ్ షోలో మోదీ పాల్గొన్నారు. ఈ సభలు, రోడ్ షో లకు ప్రజల నుండి విశేషమైన స్పందన వచ్చింది. కూటమి నేతలు, కార్యకర్తలు ఈ ఎన్నికల్లో కష్టపడ్డ విధానం ఎప్పుడూ చూడ లేదు... ప్రతి ఒక్కరూ మనసుపెట్టి పని చేశారు. మీ సహకారంతోనే 4వ సారి సీఎంగా రేపు ప్రమాణస్వీకారం చేస్తున్నా.

ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెడతాం. మళ్లీ ప్రజల రుణం తీర్చుకునే సమయం ఆసన్నమైంది. రాష్ట్రం ఉన్న పరిస్థితుల్లో కేంద్ర సహకారం కూడా అవసరం...ఈ మేరకు కేంద్రం కూడా హామీ ఇచ్చింది. మోదీ, అమిత్, నడ్డాతో పాటు కేంద్ర నాయకత్వాన్ని మన స్ఫూర్తిగా అభినందిస్తున్నా." అని చంద్రబాబు అన్నారు.

"45 ఏళ్ల నా రాజకీయ జీవితంలో రాగద్వేశాలకు అతీతంగా పని చేశాను. ప్రజల కోసం కష్టపడటం, ప్రజాహితమే నాకు తెలుసు. ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెడతా. నా ప్రతి ఆలోచన, తపనంతా ప్రజల కోసమే. ఎన్నో విజయాలు చూశాను...సంక్షోభాలు చూశాను. సంక్షోభాలను అవకాశాలుగా మార్చుకున్నాం. రాష్ట్రంలో చాలా సమస్యలు ఉన్నాయి. పేదల జీవితాలు మార్చడానికి నిత్యం పని చేసి మన నిజాయితీని ప్రజలకు తెలియజేద్దాం.

రాష్ట్రం పూర్తిగా శిథిలమైంది. దెబ్బతినని వర్గమంటూ లేదు. చిన్న పనులు చేసుకునే వారు సొంత డబ్బులు ఖర్చు పెట్టుకుని వచ్చి ఓట్లు వేసి వెళ్లారు. విదేశాల్లో ఉన్నవారు లక్షల ఖర్చు పెట్టుకుని వచ్చి ఓట్లు వేశారు. ఓటర్లు బాధ్యతగా నిర్వర్తించిన ప్రవర్తన తెలుగుజాతి చరిత్రలో నిలిచిపోతుంది. ఏ అహంకారంతో పాలకులు విర్రవీగారో అది పూర్తిగా అనిగిపోయింది.

పదవుల్లో ఉన్నామని విర్రవీగితే ఇలాంటి ఫలితాలే వస్తాయి. ఇవన్నీ కేస్ స్టడీగా మీరు తీసుకోవాలి. ప్రజలు బూతులు మాట్లాడిన నేతలు, అరాచక శక్తులు, అవినీతి పరుల్ని చూశారు. పాలకులు అంటే ఎలా ఉండాలో చూశారు...పాలకుడికి ఎలాంటి అర్హత ఉండాలో కూడా ఈ తీర్పు ఒక సూచికం. జగన్ ప్రవర్తన చూశాక ఇలాంటి వ్యక్తి పాలనకు పనికి రాడని ప్రజలు నిర్ణయించుకుని తీర్పునిచ్చారు. పాలన ఎలా ఉండకూడదో..గత పాలన ఒక కేస్ స్టడీ." అని చంద్రబాబు వివరించారు.

### గౌరవసభగా శాసనసభను నడుపుదాం

"కక్ష తీర్చుకోవాలని ముందకెళ్తే సమస్యలే వస్తాయి. అలాగని తప్పు చేసిన వారిని క్షమించి పూర్తిగా వదిలేస్తే మళ్లీ అదే దారికి వస్తారు. చట్ట పరంగా శిక్షించడంతో పాటు విధ్వంసం, కక్ష రాజకీయాలు చేయకుండా సరైన దారిన పెట్టాలి. కార్యకర్తలపై దాడులు చేసి కేసులు పెట్టి వేధించారు. ఇబ్బందుల్లో ఉన్నవారిని మనం కాపాడుకున్నాం. నడి వీధుల్లో ప్రాణాలు తీస్తూ అరాచకంగా ప్రవర్తించారు.

మెడపై కత్తి ఉన్నా జై తెలుగుదేశం అంటూ ప్రాణాలు వదిలిన ఘటన నా కళ్ల ముందు ఇప్పటికీ తిరుగుతోంది. నాకు కూడా అసెంబ్లీలో అవమానం జరిగింది...దాన్ని భరించలేక మళ్లీ ముఖ్యమంత్రిగానే అసెంబ్లీలో అడుగుపెడతానని శపథం చేసి బయటకు వచ్చాను. అసెంబ్లీని గౌరవ సభగా మార్చుతానని చెప్పాను. మనం శాసనసభను గౌరవ సభగా మార్చి ప్రజా సమస్యలు పరిస్కరించేందుకు వేదికగా మార్చుకుందాం." అని చంద్రబాబు అన్నారు.

### కక్షపూరిత రాజకీయాలు కాదు... నిర్మాణాత్మక రాజకీయాలు చేద్దాం

"రాష్ట్రానికి ఎంత అప్పు ఉందో తెలీదు.. ఎక్కడ నుండి తెచ్చారో తెలీదు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నమైంది. సాగునీటి వ్యవస్థ నిర్వీర్యం అయింది. వ్యవసాయం రంగం పూర్తిగా సంక్షోభంలో ఉంది. ఐదేళ్లలో 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారు. పదేళ్ల తర్వాత కూడా రాజధాని ఏది అంటే చెప్పుకోలేని పరిస్థితి. ప్రజల సమస్యలు చెప్పుకోవడానికి నిర్మించిన ప్రజావేదికను కూల్చి దుర్మార్గంగా వ్యవహరిం చారు. కక్ష పూరిత రాజకీయాలు కాకుండా నిర్మాణాత్మక రాజయాలు పాటిద్దాం.

2014లో సీఎంగా ప్రమాణస్వీకారం చేయడానికి ముందు ఢిల్లీ వెళ్లాను. పోలవరం ముంపు మండలాలు 7 తెలంగాణలో ఉన్నాయి. ఆ 7 మండలాలు పునరావాసానికి ఒప్పుకుంటే తప్ప సీఎంగా ప్రమాణ స్వీకారం చేస్తానని మోదీకి చెప్పాను. మొదటి కేబినెట్ లోనే 7 మండలాలు ఏపీలో కలుపుతు నిర్ణయం తీసుకున్నారు. కేంద్రం సహకారంతో 72 శాతం పనులు పూర్తి చేస్తే.. నేడు మళ్లీ పరిస్థితి మొదటికి వచ్చింది. డయాఫ్రం వాల్ కొట్టుకుపోయింది. మళ్లీ కేంద్ర సహకారంతో పోలవరం పూర్తి చేసి నదులు అనుసంధానంతో చేసి ప్రతి ఎకరాకు నీళ్లందిస్తాం." అని చంద్రబాబు హామీ ఇచ్చారు.

## ఏపీ కేబినెట్

| | | | |
|---|---|---|---|
| 1. | నారా చంద్రబాబు నాయుడు | 14. | కొలుసు పార్థసారధి |
| 2. | కొణిదెల పవన్ కళ్యాణ్ | 15. | డోలా బాలవీరాంజనేయస్వామి |
| 3 | కింజరాపు అచ్చెన్నాయుడు | 16. | గొట్టిపాటి రవి |
| 4. | కొల్లు రవీంద్ర | 17. | కందుల దుర్గేష్ |
| 5. | నాదెండ్ల మనోహర్ | 18. | గుమ్మడి సంధ్యారాణి |
| 6. | పి.నారాయణ | 19. | బీసీ జనార్ధన్ రెడ్డి |
| 7. | వంగలపూడి అనిత | 20. | టీజీ భరత్ |
| 8. | సత్యకుమార్ యాదవ్ | 21. | ఎస్.సవిత |
| 9. | నిమ్మల రామానాయుడు | 22. | వాసంశెట్టి సుభాష్ |
| 10. | ఎన్.ఎమ్.డి.ఫరూక్ | 23. | కొండపల్లి శ్రీనివాస్ |
| 11. | ఆనం రామనారాయణరెడ్డి | 24. | మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి |
| 12. | పయ్యావుల కేశవ్ | 25. | నారా లోకేష్ |
| 13. | అనగాని సత్యప్రసాద్ | | |



**తేదేపా అధినేత చంద్రబాబు ముఖ్యమంత్రిగా, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా బుధవారం ప్రమాణ స్వీకారం చేస్తారు. వారితో పాటే మరో 23 మంది మంత్రులుగా ప్రమాణం చేయనున్నారు. ఉప ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ ఒక్కరే ఉంటారు. జనసేనకు మూడు, భాజాపాకు ఒక మంత్రి పదవి కేటాయించారు.**


మిగతా..3లో

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 12, జూన్ 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం



## గవర్నర్‌తో చంద్రబాబు భేటీ

అమరావతి,మహానాడు:
గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో చంద్రబాబు భేటీ అయ్యారు. ఉదయం ఆయన్ను కూటమి శాసనసభా పక్ష నేతగా ఎమ్మెల్యేలు ఎన్నుకోవడంతో ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ ఆహ్వానించారు. దీంతో రాజ్‌భవన్‌కు వెళ్లి ప్రమాణ స్వీకారం, మంత్రివర్గ కూర్పు అంశాలను ఆయనకు వివరిం చారు. బుధవారం ఉదయం 11.27 గంటలకు సీఎంగా చంద్రబాబు ప్రమాణం చేయనున్నారు.



# ప్రజాకూటమికి నేడే పట్టాభిషేకం..

- 11.27 గంటలకు ముహూర్తం
- 3 కేటగిరీలలో 36 గ్యాలరీలు
- ఒక్కో గ్యాలరీకి ఒక్కో ఇన్చార్జి నియామకం
- శాసనసభాపక్ష నేతగా చంద్రబాబు ఎన్నిక
- డిప్యూటీ సీఎంగా పవన్
- జనసేన-బీజేపీ ప్రతిపాదన
- గవర్నర్‌ను కలిసిన కూటమి నేతలు
- మోదీ,అమిత్‌షా, రజనీకాంత్, చిరంజీవి రాక
- పుంగనూరు అంజిరెడ్డి తాతకూ ప్రత్యేక ఆహ్వానం
- కార్యకర్తల గౌరవం పెంచిన చంద్రబాబు
- అమిత్‌షాకు బాబు నివాసంలో విందు
- పార్టీ జెండాలతో గన్నవరం ముస్తాబు
- పరిమిత సంఖ్యలో పాసులు
- నియోజకవర్గానికి 200 పాసులే
- పాసులపై కూటమి నేతల ఒత్తిళ్లు
- విజయవాడలో హొటల్స్ ఫుల్
- మంత్రుల కూర్పుపై గుంభనం
- లీకులు లేకుండా జాగ్రత్త పడిన చంద్రబాబు
- బాబు పల్సు పట్టలేని సీనియర్లు
- జాబితాపై ఆశావహుల అ'టెన్షన్'



(మార్తి సుబ్రహ్మణ్యం)

మరికొద్ది గంటల్లో గన్నవరంలో జరగనున్న ప్రజా కూటమి పట్టాభిషేకానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఉదయం 11.27 నిమిషాలకు ఎన్డీయే కూటమి ప్రజాప్రభుత్వం ఏర్పాటుచేసేందుకు రంగం సిద్ధమయింది. ఈ సంబరాలకు ప్రధాని మోదీ, హెూంశాఖ మంత్రి అమిత్‌షా, సూపర్‌స్టార్లు రజనీకాంత్, చిరంజీవి ప్రత్యేక అతిథులుగా హాజరు కానున్నారు. సర్పంచ్ ఎన్నికల్లో వైసీపీ దౌర్జన్యాలపై ఒంటరిగా పోరాడిన అంజిరెడ్డి తాతకు, స్వయంగా చంద్ర బాబు నుంచి ప్రత్యేక ఆహ్వానం అదండాన్ని.. కార్యకర్తలు తమకు దక్కిన ప్రత్యేక గౌరవంగా భావిస్తున్నారు.

సీఎంగా చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారం చేయనున్న నేపథ్యంలో గన్నవరం రహదారులన్నీ టీడీపీ-జనసేన-బీజేపీ జండాలతో కళకళలాడుతున్నాయి. అటు బెజవాడలోని అన్ని హెూటల్స్ ఫుల్ అయ్యాయి. ప్రమాణ స్వీకార వేదికకు సంబంధించి 3 కేటగిరీలలో 36 గ్యాల రీలు ఏర్పాటు చేశారు. ఒక్కో గ్యాలరీకి ఒక్కో ఇన్చార్జిని నియమించారు.ప్రజాప్రతినిధులు-వారి కుటుంబ సభ్యులు, వీవీఐపీలు, వీఐపీలు, మీడియా ప్రతినిధుల గ్యాలరీలు ఏర్పాటుచేశారు.

కాగా మంత్రివర్గ కూర్పుపై అర్ధరాత్రి వరకూ సస్పెన్స్ కొనసాగింది. సహజంగా అయితే చంద్రబాబునాయుడు క్యాబినెట్ కూర్పుపై, గ తంలో లీకులు ఇచ్చే సంప్రదాయం ఉండేది. కానీ ఈసారి రొటీన్‌కు భిన్నంగా ఆయన జాబితాపై గుంభ నంగా వ్యవహరించడం విశేషం. చివరికి తనకు సన్నిహితులకు, కార్యాలయంలో పనిచేసే వారికి సైతం తెలియకుండా వ్యవహరించారు.

దీనితో మంత్రిపదవులు ఆశిస్తున్న వారిలో టెన్షన్ మరింత పెరిగింది. తమకు సన్నిహితులు, పార్టీ ఆఫీసు నేతలు, జర్నలిస్టులు, చంద్రబాబుకు సన్నిహితులకు ఫోన్లు చేసి జాబితాలో తమ పేరు ఉందా? లేదా ? అని ఆరాలు తీయడంలో బిజీ అయ్యారు. అర్ధరాత్రి దాటిన తర్వాత మంత్రుల జాబితా ప్రకటిస్తారని తెలియడంతో అప్పటి వరకూ టెన్షన్‌తో గడిపారు.

కాగా హెూంమంత్రి అమిత్‌షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నద్దాకు చంద్రబాబునాయుడు విందు ఇచ్చారు. అంతకుముందు యువనేత లోకేష్ వారిని ఆహ్వానించారు. కేంద్రమంత్రి బండి సంజయ్‌కూడా వారి వెంట ఉన్నారు.

ఇదిలాఉండగా బీజేపీకి ఒక మంత్రి పదవి మాత్రమే ఇస్తారన్న ఊహాగానాలు వెలువడ్డాయి. అమిత్‌షా-నద్దా చర్చల్లో దానిపై స్పష్టత వచ్చిన తర్వాత, అర్ధరాత్రి జాబితా ప్రకటిస్తారని టీడీపీ వర్గాలు తెలిపాయి.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న.



Dr.MCRHRD ఇన్‌స్టిట్యూట్‌లో శిక్షణ పొందుతున్న తెలంగాణ కేడర్‌కు చెందిన IAS-2023 బ్యాచ్ అసిస్టెంట్ కలెక్టర్‌లతో సచివాలయంలో సమావేశమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



## కేసీఆర్‌కు 'కరెంట్' షాక్!

- ఛత్తీస్‌గఢ్ విద్యుత్ కొనుగోలుపై నోటీసు
- 15లోగా వివరణ ఇవ్వాలని ఆదేశం
- 25 మందికి నోటీసులు
- జస్టిస్ నర్సింహారెడ్డి వెల్లడి

హైదరాబాద్,మహానాడు:
బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు కరెంట్ షాక్ తగిలింది. ఆయన హయాంలో మిగతా.. 3లో




## 17 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు

విజయవాడ, మహానాడు:
ఈనెల 17 నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం అయ్యే అవకాశముంది. ఏకాదశి కావడంతో ఆ రోజు మంచిదని కొత్త ప్రభుత్వానికి పలువురు పండితులు సూచించినట్లు సమాచారం. 4 రోజుల పాటు కొనసాగే మొదటి సెషన్‌లో తొలిరోజుఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం, రెండోరోజు స్పీకర్ ఎన్నిక ఉండనుంది. ఇక ఈ సెషన్‌లోనే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ఉపసంహారణ బిల్లును ప్రభుత్వం ఆమోదించనున్నట్లు తెలుస్తోంది.


## ప్రజలతో శెభాష్ అనిపించుకునేలా

# పాలన చేద్దాం...

- ఈ విజయం ప్రతీకారం కోసం కాదు... అభివృద్ధి, సంక్షేమం కోసం
- ప్రణాళికబద్ధంగా నియోజకవర్గాల సమస్యలను పరిష్కరిద్దాం
- ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలి
- వ్యక్తిగత విమర్శలు పూర్తిగా నిరోధించాలి
- జనసేన పార్టీ శాసనసభ పక్ష నేతగా ఏకగ్రీవంగా పవన్ కళ్యాణ్ ఎన్నిక




మంగళగిరి,మహానాడు:
'ప్రజలు అందించిన ఈ ఘన విజయం కక్ష సాధింపు రాజకీయాల కోసం కాదు. పగ, ప్రతీకారాలు తీర్చుకోవ డానికి అంతకంటే కాదు. వారు మనల్ని మనస్ఫూర్తిగా నమ్మి అఖండ విజయాన్ని అందించారంటే వారికి అత్యుత్తమ పాలన ఇవ్వాలని చెప్పడమే. నేను ఎప్పుడూ ప్రజాస్వామ్య స్ఫూర్తిని తప్పి ప్రవర్తించలేదు. గత ప్రభుత్వానికి ఇది అర్థం కాలేదు. ఇప్పుడు అధికారంలో ప్రజాస్వామ్యాన్ని పూర్తిస్థాయిలో పరిరక్షించే బాధ్యతను తీసుకుంటామ'ని జనసేన పార్టీ మిగతా.. 3లో




## బాబును చూడాలి..

- కాన్వాయ్ వెంట మహిళ పరుగులు
- కారు ఆపి మాట్లాడిన చంద్రబాబు

విజయవాడ,మహానాడు:
కూటమి ఎమ్మెల్యేల సమావేశానికి వచ్చిన చంద్రబాబు నాయుడుని చూసేందుకు ప్రజలు పెద్ద ఎత్తున రోడ్ల మీదకు వచ్చారు. పార్టీ కార్యకర్తలు, అభిమానులు దారి పొడవునా స్వాగతం పలికారు. ఎ కన్వెన్షన్ లో కూటమి సమావేశం అనంతరం ఉండవల్లి ప్రయాణమైన చంద్రబాబును చూసేందుకు మదనపల్లికి చెందిన ఓ మహిళ కాన్వాయ్ వెంట పరుగులు పెట్టింది. ఆ మహిళను కారు లోంచి చూసిన చంద్రబాబు వెంటనే మిగతా.. 3లో





స్వరూపానంద కబ్జా భూములను స్వాధీనం చేసుకోవాలి

8లో



టీడీపీలో మాజీ మంత్రి మల్లారెడ్డి?

5లో



రాష్ట్రంలో కొత్త పరిశ్రమల స్థాపనకు కృషి

9లో



నా కోసం ట్రాఫిక్ ఆపొద్దు...

5లో

జనం గుండె చప్పుడు
# మహానాడు
3
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | బుధవారం 12, జూన్ 2024





## మోదీ రాకపై పురందేశ్వరి ఏర్పాట్లు

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో బీజేపీ అగ్రనేతలు హాజరవుతున్న నేపథ్యంలో, గన్నవరం విమానాశ్రయంలో ఏర్పాట్లను బిజెపి రాష్ట్ర నేతలు బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి నేతృత్వంలో ఏర్పాట్లు పరిశీలించారు. ఎయిర్ పోర్ట్ అథారిటీ తో బిజెపి అగ్రనేతలు సిద్దార్థ్ నాథ్ సింగ్, దగ్గుబాటి పురంధేశ్వరి, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేటుకూరి సూర్య నారాయణ రాజు, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్రా శివన్నారాయణ, ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ ఈశ్వర, బిజెపి మీడియా ఇంఛార్జి పాతూరి నాగభూషణం, రాష్ట్ర కార్యదర్శి మట్టా ప్రసాద్,కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు చిగురు పాటి కుమార స్వామి , అధికార ప్రతినిధి యామినీ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరులో 14 ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు

### జీఎంసీ కమిషనర్ కీర్తి చేకూరి



**గుంటూరు,మహానాడు:** రాష్ట్ర ముఖ్య మంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్య క్రమం ప్రత్యక్ష ప్రసారాన్ని ప్రజలు తిలకించటానికి గుంటూరు నగరంలో 14 ప్రాంతాల్లో ఎస్ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేశామని జీఎంసీ కమిషనర్ కీర్తి చేకూరి మంగళవారం తెలిపారు. ఆర్టీసీ బస్టాండ్, ఎన్టీఆర్ సర్కిల్, మాయాబజార్ సెంటర్, డొంక రోడ్, నాజ్ సెంటర్, ఏటుకూరు రోడ్డు కన్యకా పరమేశ్వరి అమ్మ గుడి వద్ద తదితర ప్రాంతాల్లో స్క్రీన్లు ఏర్పాటు చేశామన్నారు.

## ప్రజలతో శెభాష్ అనిపించుకునేలా పాలన చేద్దాం...

(రెండవ పేజీ తరువాయి..)

అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అన్నారు.

మంగళవారం ఉదయం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జనసేన పార్టీ శాసనసభ పక్ష మొదటి సమావేశం జరిగింది. జనసేన శాసనసభ పక్ష నాయకుడుగా పవన్ కళ్యాణ్ ని పార్టీ తరఫున ఎన్నికైన ఎమ్మెల్యేలు అంతా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మొదట పవన్ కళ్యాణ్ పేరును పార్టీ పీఏసీ ఛైర్మన్, తెనాలి ఎమ్మెల్యే నాదెండ్ల మనోహర్ ప్రతిపాదించగా సభ్యులంతా ఏకగ్రీవంగా బలపరిచారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "జనసేన పార్టీ విలువలను, స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లడంలో పార్టీ తరఫున గెలిచిన ఎమ్మెల్యేలంతా పని చేయాలి. పగలు, ప్రతీకారాలకు సమయం కాదు. దీనిని శ్రేణులకు కూడా అర్ధమయ్యేలా నాయకులు తెలియజెప్పాలి.

### ప్రజలకు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండాలి

ప్రజలు జనసేన పార్టీని నమ్మి పెద్ద బాధ్యతను ఇచ్చారు. దానిని సక్రమంగా నిర్వర్తించాలి. ప్రజలకు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండాలి. నాతో సహా పార్టీ తరఫున గెలిచిన ఎమ్మెల్యేలంతా దానిని బాధ్యతగా తీసుకుందాం. భారత దేశంలో ఎంతోమంది రాజకీయ పార్టీలను దశాబ్దంపాటు ఏ అధికారం లేకుండా నడిపిన దాఖలాలు లేవు. జనసేన పార్టీ ప్రయాణం ప్రజల ప్రేమ, అభిమానం, నమ్మకం అనే ఇంధనంతోనే నడించింది.

నేను ఢిల్లీ వెళ్లినప్పుడు చాలా మంది జాతీయ స్థాయి నాయకులు- ఇంతకాలం పాటు ఏ అధికారం లేకుండా పార్టీని ఎలా నడిపారని అడుగుతున్నారు. ఇది పూర్తిస్థాయిలో జన సైనికులు, వీర మహిళలు సాధించిన విజయం. ఈ స్ఫూర్తిని వారి నమ్మకాన్ని మరింత నిలబెట్టుకునేలా ఇకముందు కూడా మన ప్రయాణం ఉండాలి.

### నియోజకవర్గాల్లో ప్రాధాన్య అంశాలను గుర్తించండి

పార్టీ తరఫున గెలిచిన ఎమ్మెల్యేలంతా మొదట నియోజక వర్గంలో కీలకమైన సమస్యలు, ప్రజల ఇబ్బందులు పడుతున్న విషయాలను గుర్తించాలి. ఏవి మొదట ప్రాధాన్య అంశాలో తెలుసుకోండి. వాటిని తీర్చేందుకు ప్రాధాన్యం ఇద్దాం. ఒక వేళ కేంద్రంతో ముడిపడిన అంశాలు ఉంటే కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అవి పూర్తయ్యేలా చొరవ తీసుకుందాం. పార్టీ తరఫున కూడా ప్రత్యేక కమిటీగా ఏర్పడి ప్రజల సమస్యలు తీర్చేందుకు సమన్వయం చేసుకుందాం. 2019 తర్వాత ప్రజలు అప్పటి ప్రభుత్వానికి ఎందుకు ఓటేశామా అనే ఆవేదనతో 2024లో మనకు గొప్ప విజయాన్ని అందించారు. వారి నమ్మకాన్ని, విశ్వాసాన్ని మరింత పెంచుకునేలా పనిచేయడం మనముందున్న బాధ్యత. పాలకొండ వెళ్లినప్పుడు అక్కడ పంట పొలాల్లోకి ఏనుగులు చొరబడి పంటలను నాశనం చేస్తున్నాయని చెప్పారు. అలాగే రాష్ట్రంలో మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు చాలా తక్కువ నిధులు వెచ్చిస్తే పూర్తయ్యేవి ఉన్నాయి. అలాంటి సమస్యలను వెంటనే తీర్చేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి.

ఈ ఎన్నికల్లో విద్య, వైద్యం, ఉపాధి, భద్రత, సాగు, తాగు నీరు కల్పిస్తామని ప్రజలకు పూర్తి స్థాయిలో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాం. దానికి మన పార్టీ ఎమ్మెల్యేలు కట్టుబడి పని చేయాలి. ముఖ్యంగా గత ప్రభుత్వంలో శాంతి భద్రతలు అంతంత మాత్రంగానే ఉండేవి. ప్రజల భద్రతకు కూటమి ప్రభుత్వంలో పూర్తి స్థాయి భరోసా ఉంటుంది. రాజకీయాల్లో కొత్త తరం వచ్చి ఓటు వేసింది. యువతరం మనల్ని బలంగా నమ్మింది. ఎంతో నమ్మకంగా ఓటు వేసిన వారి ఆకాంక్షలకు అనుగుణంగా పని చేయకపోతే అంతే బలంగా నిలదీస్తారని గుర్తు పెట్టుకోండి. ప్రజలు కోపంతో ఒక్కోసారి మాట మాట్లాడినా దానిని వేరుగా తీసుకోవద్దు. వారి ఆగ్రహానికి కారణాలు ఏంటో వెతకండి. వాటిని పరిష్కరించేలా పనిచేయండి.

### విమర్శలు సహేతుకంగా ఉండాలి

ప్రజాస్వామ్యంలో విమర్శలు సహేతుకంగా ఉండాలి. వ్యక్తిగతంగా అసలు మాట్లాడకండి. ఇతర రాజకీయ పార్టీల నేతలు వ్యక్తిగతంగా మాట్లాడినా.. దానిని మనం ప్రజాస్వామ్య పద్ధతిలో ఎదుర్కొందాం. అంతేకానీ ఎదుటివారు మాట్లాడా రని ఎట్టి పరిస్థితుల్లో పరిధి దాటి మాట్లాడొద్దు. వ్యక్తిగతంగా అసలు వెళ్లొద్దు. సమయపాలన పూర్తిస్థాయిలో పాటించాలి. ఓ ప్రణాళిక ప్రకారం పాలన ఉండాలి. పార్టీ పరిధి మేరకు కచ్చితంగా పనిచేయాలి. ఏ పాలసీ మీద అయినా అంతా కలిసి ఉమ్మడిగా కూర్చొని మాట్లాడుకొని నిర్ణయం తీసుకుందాం. ఐదేళ్ల పాలనకు ఓ ప్రణాళిక అనుసరించి ముందుకు వెళ్లాల్సిన అవసరం కచ్చితంగా ఉంది. ఎన్డీఏ పక్ష పార్టీలతో స్నేహంగా మెలగాలి. కలుపుగోలుగా క్షేత్రస్థాయిలోనూ అన్ని పార్టీలను కలుపుకొని వెళ్లాలి. ఇదే స్ఫూర్తిని ఐదేళ్లు కొనసాగించి ప్రజల మన్ననలు పొందేలా పని చేస్తారని ఆకాంక్షిస్తున్నాను" అన్నారు.

### పవన్ కళ్యాణ్ చిత్తశుద్ధి రాష్ట్రం కోసం తపించిన విధానం మనల్ని గెలిపించాయి: నాదెండ్ల మనోహర్

పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, తెనాలి ఎమ్మెల్యే నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ "చారిత్రక విజయం అందుకున్న ఈ తరుణంలో మొదటి శాసనసభ పక్ష సమావేశం జరుపుకోవడం ఆనందంగా ఉంది. పవన్ కళ్యాణ్ చిత్తశుద్ధి రాష్ట్రం కోసం తపించిన విధానం మనల్ని గెలిపించాయి. ఇంతటి గొప్ప విజయం అందుకున్న సమయంలో అంతే గర్వంతో అధ్యక్షులవారి నిర్ణయంలో ఆయనకు అండగా నిలబడాలి. ప్రజలు మన మీద ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అంతే చిత్తశుద్ధిగా పని చేయాలి. ఈ శుభతరుణంలో పార్టీ శాసనసభ పక్ష నాయకుడిగా పవన్ కళ్యాణ్‌ని ఎన్నుకోవడం ఎంతో ఆనందం కలిగిస్తోంది" అన్నారు.

## బాబును చూడాలి..

(రెండవ పేజీ తరువాయి..)



కాన్వాయ్‌ను ఆపి....ఆ మహిళను దగ్గరకు పిలిచి మాట్లాడారు. తనది మదనపల్లి అని తన పేరు నందిని అని చెప్పిన ఆ మహిళ చంద్రబాబుపై అభిమానంతో చూడడానికి వచ్చాను అని చెప్పింది. తనను చూసి ఎమోషన్ అయిన ఆ మహిళతో చంద్రబాబు మాట్లాడారు. సెక్యూరిటీని వారించి ఆమె వివరాలు తెలుసుకున్నారు.

మా కష్టం ఫలించి....మా కోరిక మేరకు మీరు సిఎం అయ్యారు సార్....ఒక్క సారి మీ కాళ్లు మొక్కుతాను అంటూ ఆ మహిళ అనగా... చంద్రబాబు సున్నితంగా వారించారు. ఆమెను ఆప్యాయంగా పలకరించి ఆమెతో ఫోటో దిగారు. తనకు జ్వరం ఉన్నా చూడడాలని వచ్చాను అని నందిని చెప్పగా...ముందు ఆసుపత్రికి వెళ్లు అంటూ సూచించారు. ఆమె ఎక్కడ ఉంటారో తెలుసుకుని.... అవసరమైన వైద్యం సాయం చేయాలని పార్టీ నేతలకు చంద్రబాబు నాయుడు సూచించారు.

## మాజీ డిప్యూటీ మేయర్ కారు ధ్వంసం




**విజయవాడ:** మాజి డిప్యూటీ మేయర్ గోగుల రమణారావు కారును గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేశారు. ఈ మేరకు అజిత్ సింగ్ నగర్ పోలీసులకు రాత పూర్వక ఫిర్యాదు చేశారు. సీసీ ఫుటేజ్ వైర్లు తొలగించి ఈ పనిచేసినట్లు గుర్తించారు. పోలీసులు ఆరా తీస్తున్నారు. ఈ మధ్యనే ఆయన టీడీపీకి రాజీనామా చేసి కేశినేని నానితో పాటే వైసీపీలోకి వెళ్లారు. దాంతో ఈ ప్రాంత ప్రజా ప్రతినిధి అనుచరులు ధ్వంసం చేసి ఉండవచ్చని భావిస్తున్నారు. ఆ దిశగా విచారణ చేస్తున్నారు.

# ఇక ప్రజా పరిపాలన... ప్రతి అడుగు ప్రజలకోసమే

(మొదటిపేజీ తరువాయి..)

### రాజధానిగా అమరావతి...ఆర్థిక రాజధానిగా విశాఖ

"ఏపీకి రాజధానిగా అమరావతే ఉంటుంది. విశాఖ ఆర్థిక రాజధానిగా ఉంటుంది. మూడు పార్టీలకు విశాఖపట్నం ముఖ్యమైన నగరం. 2014లో ఎంపీగా విశాఖలో హరిబాబు భారీ మోజారిటీతో గెలిచారు. తర్వాత 2019లో విశాఖపట్నంలోని 4 సీట్లు గెలిచాం. ఇప్పుడు విశాఖ పార్లమెంట్ ను క్లీన్ స్వీప్ చేశాం.




విశాఖను రాజధానిగా చేస్తామని, ప్రమాణ స్వీకారం అక్కడే చేస్తానని జగన్ చెప్పినా ప్రజలు ఇక నువ్వు రావొద్దని తీర్పు ఇచ్చారు. న్యాయ రాజధాని కర్నూలు అంటూ మోసం చేశారు. రాయలసీమలో వన్ సైడ్ గా ఎన్నికలు జరిగాయి. ఊహించని మెజార్టీని ప్రజలు మనకు ఇచ్చారు. సీఎం వస్తున్నాడంటే చెట్లు కొట్టేయడం, షాపులు బంద్ చేయడం, పరదాలు కట్టడం లాంటివి ఇక ఉండవు. ముఖ్యమంత్రి కూడా మామూలు మనిషే. నేను సీఎంగా ఉన్నా, నా మిత్రుడు పవన్ కళ్యాణ్ ఏ పదవిలో ఉన్నా సామాన్యుల్లా ప్రజల్లో ఒకరిగానే ఉంటాం. హోదా సేవ కోసం తప్ప పెత్తనం కోసం కాదు. మేము బయటకు వచ్చినప్పుడు ప్రజలు ఎవ్వరూ ఇబ్బంది పడకూడదన్నది మా విధానం." అని చంద్రబాబు అన్నారు.

### స్టేట్ ఫస్ట్ నినాదంతో ముందుకు వెళదాం

"గత ప్రభుత్వం దాడులు చేసి బాధితులపైనే కేసులు పెట్టింది. ఏ ఒక్కరి ఆత్మగౌరవానికి మన ప్రభుత్వంలో భంగం కలగదు. స్టేట్ ఫస్ట్ నినాదంతో ముందుకు వెళతాం. కేంద్రంలో రాష్ట్రానికి సముచిత గౌరవం దక్కింది. కేంద్రంలో ముగ్గురు మంత్రులుగా ఉన్నారు. రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, శ్రీనివాసర వర్మకు మంత్రి పదవులు వచ్చాయి. సాధారన వ్యక్తులకు కూడా బీజేపీ ఎంపీ టికెట్లు ఇచ్చింది. టీడపీ-జనసేన కూడా అదే పంథాలో ఉన్నాయి. పదేళ్ల మోదీ పాలన దేశ ప్రతిష్టను పెంచింది. ప్రపంచంలోనే భారతీయులకు గుర్తింపు వచ్చింది.

గతంలో 11వ స్థానంలో ఉన్న ఆర్థిక వ్యవస్థ 5వ స్థానానికి వచ్చింది. ఎన్డీయే 3.0 ప్రభుత్వంలో 3వ ఆర్థిక అతిపెద్ద దేశంగా



భారత్ అవతరించబోతోంది. 2047 నాటికి వికసిత్ భారత్ మోదీ కల...మనందరి కల వికసిత్ ఏపీ అనే లక్ష్యంతో ముందుకు వెళ్దాం. పేదరికం లేని దేశం, రాష్ట్రంగా మారాలి. పేదరికం లేని సమాజం ఎన్టీఆర్ కల. తనకు తెలిసిన ఒకే ఒక్క ఇజం హ్యూమ నిజం అని ఎన్టీఆర్ చాటి చెప్పారు. సమాజమే దేవాలయం-ప్రజలే దేవుళ్లు అని ముందుకెళ్లిన ఎన్టీఆర్ కలలను సాకారం చేద్దాం." అని చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు.

### ముందుకు నడిపించండి...తప్పు చేస్తే ఫీడ్ బ్యాక్ ఇవ్వండి

ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా..మీరు ఓట్లు వేశారు..మమ్మల్ని గెలించారు. ఓటు వేశాక మీ బాధ్యత తీరిపోయిందనుకోకుండా నిత్యం మమ్మల్ని ఆశీర్వదించి ముందుకు నడపాలి. మొన్నటి ఎన్నికల్లో ప్రతి పోలింగ్ స్టేషన్ జనంతో నిండి ఉండి రాత్రి 2 వరకు క్యూలో ఉండి ఓట్లు వేశారు. నన్ను నడిపించండి...తప్పు చేస్తే ఫీడ్ బ్యాక్ ఇవ్వండి. కలిసి ముందుకు సాగి రాష్ట్రాన్ని పునర్నిర్మించుకుందా.

ప్రపచంలో 2047 నాటికి మన దేశం మొదటి స్థానంలో ఉంటుంది. తెలుగుజాతి ప్రపంచంలో నెంబర్ 1 గా ఉండాలనేది నా కల. సంపాదనలో తెలుగువారం అగ్రస్థానంలో ఉన్నారు. నిర్ధిష్టమైన సమయంలోనే ఏపీని నెంబర్ 1 గా చేసుకుందాం. నన్ను జైల్లో పెట్టినప్పుడు బయటకు రావడానికి 53 రోజులు పట్టింది...అక్కడ ఏం చేస్తారో తెలియని పరిస్థితి ఉంది. నా కోసం నిలబడ్డ కార్యకర్తలు, నాయకులను జీవితాంతం గుర్తు పెట్టుకుంటా." అని చంద్రబాబు నాయుడు అన్నారు.

## కేసీఆర్‌కు 'కరెంట్' షాక్!

(రెండవ పేజీ తరువాయి..)

జరిగిన ఛత్తీస్‌గఢ్ విద్యుత్ కొనుగోళ్ల కుంభకోణంపై విచారణకు సంబం ధించి నోటీసులు జారీ చేసింది. 15 లోగా సమాధానం ఇవ్వాలని జస్టిస్ నర్శింహారెడ్డి ఆదేశించారు. ఇదే విచారణకు సంబంధించి 25 మందికి నోటీసులు ఇచ్చారు. కాగా తనకు జులై 30 వరకూ సమయం కావాలని కేసీఆర్ అభ్యర్థించారు.

మూడు అంశాల విచారణ కొనసాగుతోందని పవర్ కమిషన్ చీఫ్ జస్టిస్ ఎల్ నరసింహారెడ్డి నోటీసుల్లో పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్, భద్రాద్రి, యాదాద్రి థర్మల్ ప్లాంట్లపై విచారణ కొనసాగుతోందని అన్నారు. టెండర్ల ప్రక్రియ లేకుండా ఒప్పందాలు జరిగాయని, 25 మందికి నోటీసులు ఇచ్చామని నరసింహారెడ్డి పేర్కొన్నారు.

కాగా మాజీ సీఎం కేసీఆర్ మాత్రం ఇంకా సమాధానం ఇవ్వలేదని, సమయం కావాలని కోరారని వివరించారు. మాజీ సీఎండీ, ప్రస్తుత సీఎండీలతో సమావేశం అయ్యామని తెలిపారు. సోమవారం మాజీ సీఎండీ ప్రభాకర్ రావు, నాటి ప్రిన్సిపల్ సెక్రెటరీ సురేష్ చందాతో సమావేశం అయ్యామని నరసింహా రావు వివరించారు.

కాగా మూడు నిర్ణయాలు అప్పటి ప్రభుత్వం మాత్రమే తీసుకుందని పవర్ కమిషన్ చీఫ్ జస్టిస్ ఎల్ నరసింహా రెడ్డి పేర్కొన్నారు. జెన్‌కోకు ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. ఎస్కే జోషి, అరవింద్ కుమార్‌లతో మంగళవారం సమావేశం అయ్యామని చెప్పారు. అరవింద్ కుమార్ అప్పుడే రేగ్యులేటరీ కమిషన్‌కు లేఖ రాశారని, అయితే పట్టించుకోలేదని అన్నారు.

రెండు రాష్ట్రాల మధ్య ఒప్పందం జరిగినప్పుడు కేంద్రానికి అధికారం ఇవ్వాలని, అయితే రెండు రాష్ట్రాల ఒప్పందంతో ఛత్తీస్ఘడ్‌కు అధికారం ఇచ్చారని పేర్కొన్నారు. భారీగా నిధులు ఖర్చు చేసి పవర్ కొనుగోలు చేశారని, మొత్తం ప్రక్రియలో ఎంత నష్టం అనేది తేల్చాల్సి ఉందని నరసింహా రెడ్డి పేర్కొన్నారు.

భద్రాద్రిలో సబ్ క్రిటికల్ టెక్నాలజీని పెట్టారని, అంతటా సూపర్ క్రిటికల్ టెక్నాలజీ పెట్టారని నరసింహా రెడ్డి వివరించారు. యాదాద్రిలో నామినేషన్ బేస్‌లో ఇచ్చారని, ఇంకా పూర్తి కాలేదని అన్నారు.

ఆగస్టు వరకు ఒక లైన్ అందుబాటులోకి వస్తుందని అంటున్నారు కానీ రైల్వేలైన్ వెయ్యలేదని పేర్కొన్నారు. అధికారుల నుంచే కాకుండా ప్రముఖులు నుంచి కూడా సమాచారం తీసుకుంటున్నామని పేర్కొన్నారు.







రామోజీ ఫిల్మ్ సిటీలో ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత రామోజీరావు కుటుంబ సభ్యులను పరామర్శించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. రామోజీరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, మల్ రెడ్డి రాంరెడ్డి, మధుసుధన్ రెడ్డి.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ బుధవారం 12, జూన్ 2024








విజయవాడలోని ఏ కన్వెన్షన్‌లో జరిగిన కూటమి ఎమ్మెల్యేల సమావేశంలో పాల్గొన్న టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడుని ఎన్నుకున్న కూటమి ఎమ్మెల్యేలు. చంద్రబాబు నాయుడు పేరును పవన్ కళ్యాణ్ ప్రతిపాదించగా పురందేశ్వరి, అచ్చెన్నాయుడు బలపరిచారు. ఆమోదం తెలిపిన కూటమి ఎమ్మెల్యేలు.
























5
జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 12, జూన్ 2024

# ప్రజావాణి కార్యక్రమంలో 702 అర్జీలు

- ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ప్రజావాణి ఇంచార్జీ రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క



**హైదరాబాద్, జూన్ 11:**

మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్‌లో మంగళవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్, ప్రజావాణి ఇంచార్జీ డాక్టర్ జీ చిన్నారెడ్డి, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క తోపాటు నోడల్ అధికారి దివ్యతో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.

ప్రజావాణి కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై తమ సమస్యలను ప్రజాప్రతినిధులకు, అధికారులకు వివరించారు.

గ్రేటర్ హైదరాబాద్ డ్రైవర్ కమ్ ఓనర్ అసోసియేషన్ సభ్యులు ప్రస్తుత ధరలకు అనుగుణంగా పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలల్లో పెరిగినందున ప్యాకేజీ పెంచాలని కోరారు.

అన్ని విభాగాలకు సంబంధించి మొత్తం 702 దరఖాస్తులు నమోదయ్యాయి. రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 219 దరఖాస్తులు, మున్సిపల్ శాఖకు సంబంధించి 54, హోం శాఖకు సంబంధించి 52, హౌసింగ్ శాఖకు సంబంధించి 44, పౌరసరఫరాల శాఖకు సంబంధించి 46, ఇతర శాఖలకు సంబంధించి 287 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు.

ప్రజావాణి ప్రత్యేక అధికారి, మున్సిపల్ శాఖ సంచాలకులు శ్రీమతి దివ్య, ఇతర అధికారులు ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులు స్వీకరించండం తో పాటు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## నా కోసం ట్రాఫిక్ ఆపొద్దు... ప్రజలను ఇబ్బంది పెట్టొద్దు



- కాన్వాయ్ ఒక నిమిషం ఆలస్యమైనా పర్లేదు
- సీఎం కూడా మనిషే...ఇకపై పరదాలు ఉండవ్
- ఎన్డీఏ శాసనసభాపక్ష సమావేశంలో చంద్రబాబు

**విజయవాడ:**

నగరంలోని ఏ కన్వెన్షన్‌లో జరిగిన ఎన్డీఏ శాసనసభాపక్ష సమావే శంలో టీడీపీ అధినేత చంద్రబాబు సీఎం పర్యటనలో ట్రాఫిక్ ఆంక్షల గురించి ప్రస్తావించారు. సీఎం కూడా మామూలు మనిషేనని, ముఖ్యమంత్రి వస్తున్నా రంటే పరదాలు కట్టటం, దుకాణాలు బంద్ చేయటం, ట్రాఫిక్ నిలిపివేయటం, చెట్లు నరకటం లాంటివి ఇకపై ఉండవని తెలిపారు. తన కాన్వాయ్ ఒక నిమి షం ఆలస్యమైనా పర్లేదు కానీ, ట్రాఫిక్ నిబంధనలు పేరుతో ప్రజలను ఇబ్బంది పెట్టొద్దని సూచించారు. తనకు ఒక ఐదు నిమిషాలు లేట్ అయినా పర్వాలేదు.. కానీ, తన కోసం ట్రాఫిక్‌ను ఆపి ప్రజలను ఏ మాత్రం ఇబ్బందులు పెట్టొద్దం టూ మరోసారి పోలీసులకు సూచించారు.

# 'జగన'ంత కుటుంబం ఏదీ?

- బాధల్లో బాసటగా బాబు-పవన్ కుటుంబాలు
- జగన్‌కు తల్లీ-చెల్లీ దూరం

**కుటుంబం.. బంధాలు**
**అనుబంధాలు, సం బంధాలు , ఉద్వేగం,**
**ఉత్కంఠ, సంతోషం, కళ్ళల్లో నీరు..-**

గత రెండురోజులలో చూసిన సన్నివేశాలను పరిశీలన చేద్దాం.

**మొదటిగా జగన్ రెడ్డి:**

తండ్రి చనిపోయినప్పుడు, బాబాయి హత్య అప్పుడు కనపడని కన్నీరు, మొన్న జూన్ 4వ తారీఖున కనబడ్డాయి. పవన్ కళ్యాణ్‌ని ఎప్పుడు గౌరవంగా పేరు పెట్టి పిలవని నోరు, "పవన్ కళ్యాణ్ " అంటూ వగచింది.

నాకు అందులో భాధ కన్నా, ఘోర, అవమానకర పరాజయం తాలూకు ఉండేలు, కవుకు దెబ్బ తీవ్రత కనిపించింది తప్పితే, ఎక్కడా నిజాయితీ కనబడలేదు. పైగా తాను సోమ్ములు పంచిన జనాలు ఓట్లు వేయలేదనే నింద మోపాడు.

ఇకపోతే, అతని ఏడుపు పంచుకోవటానికి సొంత తల్లి,



షెల్లి కూడా లేదు. వదిలేసి దూరంగా పారిపోయారు. పైగా అతని పరాజయం కోసం కూడా పిలుపు ఇచ్చారు.

ఒక్క బలమైన, ఘోరమైన ఓటమి, సింహం అని డప్పు వేసుకున్న వారిని కుదేసి కూలబెట్టి, వెక్కి వెక్కి ఏడ్వటం తప్పా, మిగిలినవి అన్ని చేయించింది.

(కానీ, 2019లో ఘోరమైన ఓటమి తరువాత పవన్ కళ్యాణ్, వెంటనే బయటకు వచ్చి ప్రజా తీర్పు స్వాగతించారు, చిరునవ్వుతో స్వీకరించి తన రాజకీయ ప్రయాణం కొన సాగించారు. జగన్ రెడ్డిలా ఏడ్వలేదు)

**చంద్రబాబు:**

స్థానిక సంస్థల ఎన్నికలలో జగన్ రెడ్డి అక్రమాలను, దౌర్జన్యాలను తట్టుకోలేక తప్పుకున్నా, జగన్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా తనను ఘోరంగా అవమానకరమైన, అసభ్యమైన, అసహ్యకరమైన భాషలో వేధించినా, చివరకు అరెస్టు చేసి జైలులో వేసినా, గుండె నిబ్బరంతో పవన్ కళ్యాణ్ అండతో



నిలబడి, కలబడి తనెంటో నిరూపించుకున్నారు. అతని వెంట అయన కుటుంబ సభ్యులు బలంగా నిలబడ్డారు. చంద్రబాబు స్థిత ప్రజ్ఞతకు అదోక మచ్చుతునక.

**పవన్ కళ్యాణ్ :**

2019 లో వచ్చిన ఘోర పరాజయం తరువాత దానిని హుందాగా, గౌరవంగా అహ్వానించి, నిలబడి, కలబడ్డారు. కరోనా సమయంలో అయన స్పూర్తితో జనసైనికులు చేసిన సహాయం అపూర్వం. తదనంతరం వచ్చిన స్థానిక సంస్థల ఎన్నికలలో జనసైనికులు కలబడి, నిలబడిన తీరు, పవన్ కళ్యాణ్ మొండితనం, ప్రజలకు అండగా నిలబడే విధానం మొదటిసారిగా రాష్ట్ర ప్రజలను పవన్ కళ్యాణ్ పట్ల సానుకూలంగా ఆశీర్వదించటానికి దోహద పడింది.

ఇక అక్కడి నుంచి, 2024 ఎన్నికలు ముగిసే వరకు వెనక్కి తిరగలేదు, మడమ తిప్పలేదు. ఇప్పటం అవిర్భావ సభ ద్వారా.. వైకాపా వ్యతిరేక చీలనివ్వను అనే సంకల్పం, శపధంతో మొదలై, వారాహీ యాత్ర ద్వారా దానిని సార్ధకం చేసుకునే వరకు విశ్రమించలేదు.

విశాఖ పట్నం, ఇప్పటం, చంద్రబాబు అరెస్టు అనంతరం జగన్ రెడ్డి పోలీసులతో చేయించిన దాడులను ఎదురొడ్డి నిలబడ్డాడు. అయనకు అండగా జనసైనికులు నిలబడ్డారు. ఇవన్నీ అయనలో కసి మరింత పెంచాయి. ఎన్నో అవ మానాలను దిగమింగి, తనను తాను తగ్గించుకోవటమే కాకుండా, తన పార్టీని కూడా తగ్గించుకొని తెదేపాతో ఏర్పాటు చేశాడు. సదరు కూటమి లోకి భాజపాని విజయ వంతంగా తెచ్చాడు.

ఇవన్నీ సునిశితంగా గమనించిన రాష్ట్ర ప్రజలు, పవన్ కళ్యాణ్ సంకల్పం అయన వైకాపా వ్యతిరేక ఓటు చీలనివ్వను అనేదానికి సంపూర్ణంగా మద్ధతు ఇచ్చి, మనసారా ఆశీర్వదించారు.

ఫలితం, 2019లో జగన్ రెడ్డికి 151 ఇచ్చిన రాష్ట్ర ప్రజలే, 2024 వచ్చేసరికి 11 మాత్రమే ఇచ్చారు. కూటమికి 164 సీట్లు ఇచ్చారు.

ఇక్కడ గమనించాల్సిన మరోక ముఖ్యమైన విషయం ఏమిటంటే.. పవన్ కళ్యాణ్ వెంట మెగా కుటుంబం మొత్తం అండగా నిలబడింది. చిరంజీవి పార్టీకి అర్ధిక సహాయంతో, తన తమ్ముడి గెలుపు కోసం పిలుపు ఇచ్చారు. మెగా హీరోలు ప్రచారం చేశారు. నభూతో నభవిష్యతి అనే తీరులో జనసేన 21/21 మరియు 2/2 సీట్లతో 100% విజయంతో దేశంలోనే ఒక చరిత్ర సృష్టించారు.

ఈ విజయంతో తన కుటుంబ సభ్యులను కలసిన పవన్ కళ్యాణ్, చిరంజీవి ఇంటిలో లభించిన అపూర్వ స్వాగతం రాష్ట్రం మొత్తం వీక్షించింది. పవన్ కళ్యాణ్ ఒక సామా న్యుడిలా తన తల్లికి, అన్నా వదినలకు సాగిలపడి నమస్కారం చేసిన తీరు, రాష్ట్ర ప్రజలను ఉద్వేగంతో కదిలించింది.



చిరంజీవి, నాగబాబు, అంజనమ్మ కళ్ళల్లో ఉద్వేగం, భావోద్రేకంతో నీరు తిరిగిన తీరు, వారి కుటుంబ బంధాలు, సంబంధాలు, అనుబంధాలు ప్రపంచానికి మరొక సారి పరిచయం చేసింది. పది సంవత్సరాల పవన్ కళ్యాణ్ కష్టం చూసి విలవిలలాడిన మనస్సులు, అయనను ప్రజలు అహ్వానించిన తీరు, ఆశీర్వదించిన తీరు, నమ్మిన తీరుకి మెగా కుటుంబం కదిలి పోయింది ఉద్వేగంతో.

**ముక్తాయింపు:**

కుటుంబ సంబంధాలు, బంధాలు, అనుబంధాలు ఎలా ఉండాలో పవన్ కళ్యాణ్ కుటుంబం, చంద్రబాబు కుటుంబం రాష్ట్ర ప్రజలకు చూపాయి. అలాగే, కుట్రలు, కుత్సితాలు, స్వార్ధపూరిత విధానాలకు నిలయమైన జగన్ రెడ్డి వెంట ఒక్కరంటే ఒక్క కుటుంబ సభ్యులు లేరు.

ఇప్పుడు చెప్పండి ప్రజలారా.. కుటుంబం అంటే ఎవరిది? బంధాలు, అనుబంధాలు అంటే ఏమిటీ? సొంత తల్లి, చెల్లిని అగౌరవమైన విధంగా చూసినవాడు, రాష్ట్ర మహి ళలను నా అక్కా షెల్లెమ్మలు అంటే నమ్ముతారా? అంధ్రులు కుటుంబ విలువలు పాటించే వారిని ఎల్లప్పుడు ఆశీర్వ ది స్తారు, లేని వారిని ఎలా తిరస్కరిస్తారో 2024 ఎన్నికల ఫలితాల ద్వారా చక్కగా నిరూపించారు. మీరేమంటారు ప్రజలారా?

## మూడోసారి పుష్కరాలు నిర్వహించనున్న చంద్రబాబు

**ముఖ్యమంత్రి హోదాలో నిర్వహించే అదృష్టం**

(రమణ)

పన్నెండు ఏళ్లకోసారి అత్యంత ప్రతిష్టాత్మంగా జరిగే గోదావరి పుష్కరాలను వరుసగా మూడోసారి ముఖ్య మంత్రి హోదాలో నిర్వహించే అదృష్టం చంద్రబాబు నాయుడు దక్కించుకోనున్నారు. మొదటిసారి 2003లో పుష్కరాలను ప్రారంభించిన చంద్రబాబు 2014 గోదావరి మహా పుష్కరాలను వైభవంగా చేపట్టారు. మూడోసారి అంటే.. 2027లో జరిగే గోదావరి పుష్కరాలు ఈయన నేతృత్వంలోనే జరుగుతుండడం విశేషం. ఈ గోదావరి పుష్కరాలను రెండోసారి ముఖ్య



మంత్రి హోదాలో చేపట్టిన నేత ఎవరు లేరు. అలాంటిది మూడోసారి నిర్వహించబోతుండటం విశేషం గానే పేర్కొచ్చు. అంతకుముందు 1991లో నేదురుమల్లి జనార్ధనరెడ్డి,1979లో మర్రి చెన్నారెడ్డిలు ముఖ్యమంత్రి లుగా గోదావరి పుష్కరాలు చేపట్టారు.

## ప్రతిఫలం - ఫలాపేక్ష

ప్రతిఫలం
ఆశించకుండా
చేసేదే పూజ,
దానం, ధర్మం,
దైవ దర్శనం
ఇత్యాదివి.
కానీ నేటి నరుడు
ప్రతిఫలాపేక్షజి
లేకుండా
చేయి విదల్చడు,
చివరకు ఎంగిలి
చేతితో కాకిని
కూడా కొట్టడు.
నరుని నరనరాలలో
నాకేంటి అన్న బావం
విదితమౌతుంది,
అవగతమౌతుంది.
కర్మ పరిపక్వత
గురించి పట్టించుకోని
వైనం, పరిజ్ఞానం శూన్యం.
మా ఇంటికొస్తే
ఏం తెస్తావ్,
మీ ఇంటికొస్తే
ఏం ఇస్తావ్
అన్న ధోరణి
నేడు అన్నిటా
కానవస్తుంది.
ఇది నరుని నైజం.
లాభాపేక్ష లేకుండా
కాలాన్ని కదపడు.
అంతా మాయ.
జగమే మాయ
అని ఓ కవి
ఏనాడో చెప్పాడు.
కర్మ భూమి
మనది అంటే
నరుడు నమ్మడు.
కర్మఫలం అంటే అసలు
ఏకీభవించరు.
మరో జన్మ గురించి
ఆలోచించరు.
పాప పుణ్యాలు
వారికి అనవసరం.
ఎవరి పని వాళ్ళు
ఏదోరకంగా
పూర్తి చేసుకోవాలి.
అల్ప సంతోషులుగా
ఉంటారు.
సంపాదనే కొందరి
ధ్యేయం.
అబద్ధమాడడానికి
వెనుకాడరు.
దగా, మోసం లక్షణాలు
దండీగా ఉంటాయి
కొందరిలో.
అపర కర్మలు
ఆచరించరు.
పాపపుణ్యాలుజి
పట్టవు.
విధిని వక్రీకరిస్తారు,
నిధుల కోసమే
వారి వెతుకులాట.

-Dr.నందూరి రామకృష్ణ

# టీడీపీలో మాజీ మంత్రి మల్లారెడ్డి?

- మల్లారెడ్డికి టీడీపీ అధ్యక్ష బాధ్యతలు?
- మరో దళిత నేత కూడా?
- ఇద్దరు మాజీ మంత్రుల చేరిక?
- పాత కాపులకు ఆహ్వానం
- తెలంగాణపై బాబు నజర్
- బీఆర్ఎస్ ఓటు బ్యాంకుపై దృష్టి

(మార్తి సుబ్రహ్మణ్యం)



టీడీపీ అధినేత-ఏపీ సీఎం చంద్రబాబునాయుడు తెలంగాణపై సీరియస్‌గా దృష్టి సారిస్తున్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ ఓటు బ్యాంకును నిర్వీర్యం చేసే లక్ష్యంతో చంద్రబాబునాయుడు అడుగు లేస్తున్నారు. అందులో భాగంగా.. గతంలో టీడీపీని వీడిన సీనియర్లను తిరిగి ఘర్‌వాపసీ పథకంలో చేరాలని ఆహ్వానిస్తున్నట్లు తెలుస్తోంది. ఆ క్రమంలో టీడీపీలో మల్కాజిగిరి ఎంపీగా పనిచేసిన మంత్రి, బీఆర్ఎస్ మాజీ మంత్రి, ఆ పార్టీ సిట్టింగ్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి టీడీపీలో చేరేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం.

బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారెడ్డి టీడీపీలో చేరనున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ సర్కారు ఆయనపై వేధింపులకు పాల్పడుతున్న నేపథ్యంలో, ఎన్డీయేలో ప్రధాన భాగస్వామి అయిన టీడీపీలో చేరాలని నిర్ణయించుకున్నట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఆ క్రమంలో ఆయన అల్లుడు, మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి కూడా టీడీపీలో చేరవచ్చంటున్నారు. అదే నిజమైతే మల్లారెడ్డికి, తెలంగాణ టీడీపీ పగ్గాలు అప్పచెప్పే అవకాశాలున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

కాగా గతంలో టీడీపీ సర్కారులో మంత్రులుగా పనిచేసిన ముగ్గురు సీనియర్లు, బీఆర్ఎస్-బీజేపీ నుంచి బయటకు వచ్చి టీడీపీలో చేరేందుకు, రంగం సిద్ధం చేసుకుంటున్నారన్న వార్తలు వెలువడు తున్నాయి. అదేవిధంగా బీఆర్ఎస్‌లో అసంతృప్తితో ఉన్న పాతకాపు లంతా, తిరిగి స్వంత గూటికి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆ మేర కు చంద్రబాబునాయుడు ప్రత్యేక ఆపరేషన్ ప్రారంభించినట్లు తెలుస్తోంది.

కేంద్రంలోని ఎన్డీయే సర్కారులో.. టీడీపీ మళ్లీ కీలకపాత్ర పోషిస్తున్న నేపథ్యంలో, టీడీపీలో చేరడమే మంచిదన్న భావన మాజీ తమ్ముళ్లలో కనిపిస్తోంది. తెలంగాణలో బీజేపీ పుంజుకోవడం, దాదాపు 40 నియోజకవర్గాల్లో టీడీపీ ప్రభావం ఉన్న సెటిలర్లు ఉన్నందున, వచ్చే ఎన్నికల్లో ఎన్డీయేకు రాజకీయ భవిష్యత్తు ఉంటుందని టీడీపీ మాజీ నేతలు అంచనా వేస్తున్నారు. పైగా ఏపీలో చంద్రబాబు అధికారంలో ఉన్నందున, ఆయన తెలంగాణపై సీరియస్‌గా దృష్టి సారిస్తారని భావిస్తున్నారు.

నిజానికి తాజా పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి టీడీపీతో తొలిరోజుల్లోనే చర్చించి ఉంటే, మరో మూడు స్థానాలు వచ్చేవన్న భావన లేకపోలేదు. ఏపీలో బీజేపీతో పొత్తు కుదిరిన వెంటనే కిషన్‌రెడ్డి రంగంలోకి దిగి, చంద్రబాబుతో చర్చించి ఉంటే ఫలితాలు మరోలా ఉండేవన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. అయితే చివరి నిమిషంలో చింతల రామచంద్రారెడ్డిని రంగంలోకి దింపారని, అప్పటికే ఆలస్యమయినందున కిషన్‌రెడ్డికి పెద్దగా మెజారిటీ రాలేదంటున్నారు. పైగా కిషన్‌రెడ్డి వ్యక్తిగతంగా చంద్రబాబుతో విబేధిస్తారని, ఆయన జగన్‌రెడ్డి వైపే ఉంటారన్న భావన అటు టీడీపీ-ఇటు బీజేపీ వర్గాల్లో లేకపోలేదు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

6

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 12, జూన్ 2024

# పరిమితంగానే వీవీఐపీల పాసులు

- చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి పాసుల గోస
- పార్టీ నేతలకూ దొరకని పాసులు
- ఐటిడిపికీ దొరకని పాసులు

**అమరావతి, మహానాడు:**

ముఖ్యమంత్రిగా తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రధాని మోదీ సహా పలువురు కేంద్ర మంత్రులు, సీఎం లు హాజరు కానున్నారు. అందుకు తగ్గట్టుగానే అధికారులు వీఐపీలు, వీవీఐపీల కోసం ఏర్పాట్లు చేస్తున్నారు.

అయితే, అటు అభిమానులు సైతం చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరు కావడానికి ఉవ్విళ్లూరుతున్నారు. సామాన్య కార్యకర్తలు అధిక సంఖ్యలో రానున్న నేపథ్యంలో వారికి తగిన విధంగా ఏర్పాట్లు చేసిన అధికారులు అందుకు తగ్గట్లుగా వీఐపీ, వీవీఐపీల గ్యాలరీలకు మాత్రం పరిమిత సంఖ్యలో పాస్లను జారీ చేశారు.

ఇక నియోజకవర్గానికి కేవలం 200 చొప్పున పాస్లు జారీ చేశారు. పాస్లను పరిమిత సంఖ్యలో జారీ చేసిన నేపథ్యంలో అటు టీడీపీ, బీజేపీ, జనసేన నేతలు పాస్ల కోసం విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. తమకు తెలిసిన నేతల ద్వారా పాస్లు దక్కించుకోవాలని ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. కానీ, చంద్రబాబు ప్రమాణ స్వీకారాన్ని నియోజకవర్గాని 200 వందల పాస్లు మాత్రమే జారీ చేశారనే విషయం తెలియని కూటమి నేతలు, పాస్ల కోసం నియోజకవర్గాల్లోని నేతల చుట్టూ తిరుగుతున్నారు. వారి ద్వారా పాస్లు పొందవచ్చని ప్రయత్నాలు చేస్తున్నారు.

కూటమి నేతలకు పాస్లు సరిపడా ఇవ్వలేక ముఖ్య నాయకులు తల పట్టుకుంటున్నారు. నియోజకవర్గానికి 200 మందికి (టీడీపీంజనసేనంబీజేపీ) మాత్రమే పాస్ లు మంజూరు చేశారు. ఈ సమాచారం నిజమో కాదో తెలియక అభిమానులు కొట్టుమిట్టాడుతున్నారు. అభిమాన సందోహం భారీగా హాజరైతే ప్రమాణ స్వీకార ప్రాంగణం సరిపోయే పరిస్థితి లేదని కూటమి నేతలు ఈ నిర్ణయం తీసుకన్నట్లు తెలుస్తోంది.

పరిమిత సంఖ్యలో పాస్లు ఇవ్వడంతో కూటమి నేతలు,



INVITATION

GOVERNMENT OF ANDHRA PRADESH
requests your presence
at the
SWEARING-IN-CEREMONY OF
SRI NARA CHANDRA BABU NAIDU
as
CHIEF MINISTER
and
MINISTERS

at 11.27 AM on 12th June 2024 (Wednesday)
Venue : Near Medha IT Park (Opp. Gannavaram Airport)
Kesarapalli, Vijayawada.

Note: 1. Please bring this Invitation card with you.
2. Please be in your seat by 9-30 a.m.
3. This card is not transferable, admit one only.

ఆయా పార్టీల కార్యకర్తలు ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని చూడటానికి టీవీలకే పరిమితమవ్వాలా? ప్రత్యక్షంగా వీక్షించే అదృష్టం లేదా? అంటూ ప్రశ్నిస్తున్నారు. అయితే, మరికొన్ని చోట్ల మాత్రం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎట్టి పరిస్థితుల్లోనూ తమను తీసుకెళ్ళాలని నేతలపై ఒత్తిడి తీసుకువస్తున్నారు.

కార్యకర్తల ఒత్తిడితో ఏం చేయాలో తెలియక ముఖ్య నేతలు అయోమయంలో కొట్టుమిట్టాడుతున్నారు. 200 పాస్ల కోసం ముఖ్యనేతలు సర్దుబాటు ప్రణాళికలు వేసుకుంటున్నారు. ఇక ఇదిలా ఉంటే రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ, పార్లమెంట్ కమిటీ, మరి ముఖ్యంగా పార్టీ కోసం కృషి చేసిన ఐటీడీపీ ఒక్క పాస్లు ఇవ్వలేదని ఆయా కమిటీ మెంబర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.





# తలసాని సోదరుడు శంకర్‌యాదవ్‌కు కన్నీటి వీడ్కోలు

- అంతిమయాత్రకు తరలివచ్చిన పార్టీల నేతలు, అభిమానులు
- అన్న భౌతికకాయాన్ని చూసి శ్రీనివాసయాదవ్ కన్నీరు

**హైదరాబాద్,మహానాడు:**

మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సోదరుడు, మోండా మార్కెట్ అసోసియేషన్ అధ్యక్షుడు తలసాని శంకర్ యాదవ్ అంత్యక్రియలు మంగళవారం వేలాదిమంది సమక్షంలో జరిగాయి. కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన సోమవారం తెల్లవారు జామున మరణించగా మంగళవారం కుటుంబసభ్యులు బన్సీలాల్‌పేటలోని గ్రేవ్ యార్డ్‌లో అంత్యక్రియలు నిర్వహించారు. తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నీ తాన్కె అంత్యక్రియలు పూర్తయ్యే వరకు పర్యవేక్షించారు. తన అన్న పార్థివదేహాన్ని చూసి పలుమార్లు కన్నీటి పర్యంతమయ్యారు. వెస్ట్ మారేడ్‌పల్లిలోని రాధికా కాల నీలో శంకర్ యాదవ్ నివాసం నుంచి ప్రారంభమైన అంతిమయాత్రలో కుటుం బసభ్యులు, బంధువులు, ప్రజా ప్రతినిధులు, పలు పార్టీల నాయకులు, అధికారు లు వేలాదిగా పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు. అంతిమయాత్ర మోండా మార్కెట్‌కు చేరుకున్న సమయంలో మోండా మార్కెట్‌లోని పలువురు వ్యాపారు లు, మహిళలు నివాళులర్పించారు. అనంతరం శంకర్‌యాదవ్ అంత్యక్రియలు నిర్వహించారు. అంతిమయాత్రకు ముందు రాధికా కాలనీలోని నివాసంలో శంకర్ యాదవ్ పార్థివదేహానికి మల్లారెడ్డి, పాడి కౌశిక్ రెడ్డి, వివేక్, బండారి లక్ష్మారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి, వి.హన్మంతరావు, మర్రి శశిధర్ రెడ్డి, కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తదితరులు నివాళులర్పించారు.

**అంతిమయాత్రలో కేటీఆర్..**

అంతిమయాత్రలో పలువురు ప్రముఖులు పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు మాజీ మంత్రులు జగదీశ్వర్ రెడ్డి, మహమూద్ అలీ, మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్, రాజ్యసభ సభ్యులు అనిల్‌కుమార్ యాదవ్, పాడి కౌశిక్ రెడ్డి, దానం నాగేందర్, మాజీ జైపాల్ యాదవ్, అంజయ్య యాదవ్, మాజీ కార్పొరేషన్ చైర్మన్‌లు ఎర్రోళ్ల శ్రీనివాస్, అనిల్‌కుమార్ కూర్మాచలం, చిరుమళ్ల రాకేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సర్వే సత్యనారాయణ, రోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గన్నవరం విమానాశ్రయంలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా, కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా, హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ లకు స్వాగతం పలికిన టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్.



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రి వర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి జనసేన పార్టీ శాసనసభా పక్ష నేత పవన్ కళ్యాణ్‌కి ఆహ్వానం అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి. మంగళవారం సాయంత్రం పార్టీ కేంద్ర కార్యాలయంలో పవన్ కళ్యాణ్‌కి ఆహ్వానం అందించారు.

# కమ్మ సామాజిక వర్గాన్ని వేరు చేయకండి

**ఇప్పటి విజయంతో ఇంకా బాధ్యత పెరిగింది**

**ఈ చారిత్రాత్మక విజయం ఒక కులం వల్ల రాలేదు**

**సమిష్టి కృషివల్ల లభించింది**

**అతిగా ప్రవర్తిస్తే అనర్ధదాయకం**

**గెలుపును ఆస్వాదించడంలో తప్పులేదు**

కమ్మ సోదరులకు వినమ్ర పూర్వక విజ్ఞప్తి ఎన్నికల ఫలితాలు వచ్చి నిండా 24 గం.లు గడవక ముందే ఎ.పి ఎన్నికల్లో విజయం సాధించామని కమ్మ సామాజిక వర్గం పేరున వచ్చిన పోస్ట్‌ను చూసి అశ్చర్య పోయాను. కానీ నేటికీ ఇంకా కొత్తవి వస్తూనే వున్నాయి. అసలు కమ్మ సామాజిక వర్గం ఎంతమంది ఉన్నారు ఎ.పి లో. 5-6% కమ్మ సామాజిక వర్గ ఓటర్లు లేని మంగళగిరిలో లోకేష్‌కు 91 వేల మెజారిటీ వచ్చిందీ అంటే అది కమ్మవారి గొప్పతనమా ?

శ్రీ భరత్, పెమ్మసాని చంద్రశేఖర్ కు లక్షల్లో మెజారిటీ వచ్చింది అంటే కమ్మవారి ఓట్లవల్ల వచ్చిందని అందామా ? కమ్మవారు పోరాటం చేసింది పార్టీలతో , వ్యక్తులతో గానీ కులాలతో కాదు. టి.డి.పి వేరు కమ్మ సామాజిక వర్గం వేరు. రెండింటికీ మధ్య ఉన్న గీతను చెరిపేస్తున్నారు కొందరు. ఇతర సినీ నటుల అభిమానులు టి.డి.పి ఓటర్లు కాకూడదా ?

అలాగే టి.డి.పి కార్యకర్తలు అనేక నటులకు అభిమానంగా ఉండ కూడదా ? అభిమానం వేరు , పార్టీ వేరు. 50% ఓట్లు దాటి టి.డి.పి కూటమికి వచ్చా యంటే ఒక్క కమ్మవారి ఓట్ల వల్లే సాధ్యమయ్యిందా? గతంలో గ్రామ గ్రామాన వ్యవసాయ ఆధారితంగా అభివృద్ధి చెందామూ అంటే అన్ని కులాలు సహకరించాయి కాబట్టే, కమ్మజాతి వృద్ధిలోకి వచ్చింది. తమజాతిని వృద్ధిలోకి తీసుకు రావడమే కాక ఇతర కులస్తులకు చేదోడు , వాదోడుగా నిలిచి అందరితో మమేకమై తాము వృద్ధి చెందిందే కాకుండా తోటి కులస్తులకు చేయూతనిచ్చిన జాతి కమ్మజాతి.


కానీ నేడు నగరీకరణ వల్ల గ్రామాల్లో సాయం చేసిన వ్యవసాయాన్ని వదలి నగర బాట పట్టి సమాజంతో వేరుపడ్డాం. దీన్నే కొన్ని కుక్కమూతి రాజకీయ పార్టీలు పేదలకు- పెత్తం దార్లకు యుద్ధం అని కమ్మ వారిని సమాజం నుండి వేరు చేయడానికి ప్రయత్నించారు. కానీ విజ్ఞతతో ఆలోచించిన ఆంధ్రా ప్రజానీకం, వారిని తమ ఓట్లతో మట్టికరిపించింది. ఏ ప్రాంతం చూసినా , ఏ నియోజక వర్గం చూసినా వేలాది ఓట్ల మెజారిటీ లభించడం సాధారణ విషయం కాదు.

ప్రతిపక్ష హెూదా కూడా రాకుండా చేసిన ఆంధ్రా ప్రజానీకం నుండి, కమ్మ సామాజిక వర్గాన్ని వేరు చేయకండి. రెండు చేతులు కలిస్తేనే చప్పట్లు అవుతాయి. ఒక్క చేతితో చప్పుడు రాదు. ఇప్పటి విజయంతో ఇంకా భాద్యత పెరిగింది. ఈ రోజు దక్కిన చారిత్రాత్మక విజయం ఒక కులం వల్ల రాలేదు. సమిష్టి కృషివల్ల లభించింది. విజయాన్ని ఏ ఒక్క కులానికో ఆపాదించడం తగదు. తిరుగు లేని విజయం సాధించామని విర్రవీగితే కాలగర్భంలో కలసి పోతున్న , కలిసిపోయిన నాయ కుల చరిత్రను ఒకసారి పరిశీలించండి.

వసుధా మానవుడు సంఘజీవి. ఒకరి కొకరు సహాయం తీసుకోవడం తప్పనిసరి. వీలయితే సాయం చెయ్యండి. ఏ సహాయం చేయక పోయినా పర్వాలేదు గానీ, ఎదుటి వ్యక్తిని కించ పరచేటట్లు వ్యవహరిస్తే ఛీ కొట్టించుకోవల్సి వస్తుంది. సమాజంలో కొన్ని కులాల పట్ల సాఫ్ట్ కార్నర్ ఉంటుంది. అందులో కమ్మ సామాజిక వర్గం ఒకటి. దాన్ని చెడగొట్టుకోకుండా , ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ముందుకు సాగాలి.

ప్రమాదాలు, సమస్యలు చెప్పి రావు. వచ్చే అవకాశం వుందని ఊహించగలగాలి. దానికి బద్దులమై నడచుకోవాలి. అతిగా ప్రవర్తిస్తే అనర్ధ దాయకం. కాలం మారుతోంది. ప్రజల ఆలోచనలు, ప్రాధాన్యతలు కూడా మారుతు న్నాయి. ఒకప్పుడు మా గ్రామానికి రోడ్డు వెయ్యమనో, మంచినీటి ట్యాంకు నిర్మించమనో కోరే వారు. ఇప్పుడు అవన్నీ సమకూరాయి. ఆహార భద్రతతో తిండికి ఇబ్బంది లేకుండా ఉంది. గృహ నిర్మాణాలు ఊపందుకున్నాయి.

ఇక్కడే ప్రజల ప్రాధాన్యతలు మారుతు న్నాయి. శ్రమను నిదానంగా తగ్గిస్తున్నారు. ఉచితాలకు ఎదురు చూస్తున్నారు. గ్రామాన్ని




యూనిట్‌గా తీసుకోవడం లేదు. ఇప్పుడు వ్యక్తిగతంగా బ్యాంకు ఖాతాలో ఉచితంగా ఏమేమి వచ్చి పడతాయో చూసుకుంటున్నారు. ఎప్పుడైతే తిండికి, నివాసానికి ఇబ్బంది లేదో మనిషి పక్క చూపులు చూస్తాడు. కులం , మతం, వర్గం, ప్రాంత భావనలు చుట్టు ముడతాయి. దానితో సమాజం చీలిపోతుంది.

ఇప్పటి ఈ విజయం లాంటి పరిస్థితి ఎప్పుడో గానీ ఒకసారి వస్తుంది. దాన్ని మనం సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి. తెలుగుజాతిని సమున్నత స్థానంలో ప్రపంచానికి పరిచయం చేయాలి. అందులో కమ్మవారి పాత్ర చిరస్థాయిగా నిలిచి ఉండే విధంగా కమ్మవారు శ్రమించాలి. శ్రమ కమ్మ వారికి కొత్తకాదు. కానీ గ్రామాలకు దూరంగా జరిగిన కొంతమంది కమ్మవారు కొన్ని సందర్భాలలో అతిగా ప్రవర్తిస్తున్నారు.

వారి అత్యుత్సాహాన్ని ప్రశ్నించడం కాదు గానీ , అది వారికి తెలిసో, తెలియకో చేస్తుండవచ్చు. గెలుపును ఆస్వాదించడంలో తప్పులేదు. 12 వ తేదీ బాబు ప్రమాణ స్వీకారంతో ఒక అంకం పూర్తవుతుంది. ఎవరి దారికి వారు సర్దుకుంటారు. కానీ గ్రామాల్లో వుంటే కమ్మవారిపై వత్తిడి పెరుగుతుంది. వీరిని ఎలా అణగదొక్కాలా అని కొన్ని సంఘ వ్యతిరేక శక్తులు అవకాశం కోసం ఎదురు చూస్తుంటాయి.

పొత్తులో ఉన్న పార్టీల విచ్ఛిన్నానికి కుట్రలు , కుతంత్రాలు పన్నుతాయి. కులాల, మతాల మధ్య చిచ్చు పెట్టేందుకు శతవిధాలా 360 డిగ్రీల్లో ప్రయత్నిస్తూనే ఉంటాయి. ఇల్లు అలకగానే పండగ కాదు. జాగరూకతో పరిస్థితిని గమనిస్తూ తాము అభివృద్ధి చెందుతూ, ఇతరులను కూడా ముందుకు తీసుకు వెళ్లవలసి బాధ్యత కమ్మ సమాజంపై ఉంది. ఎదిగే కొద్దీ ఒదిగి ఉండాలనేది తెలుగు సామెత.

ప్రతిపక్షం లేనంతగా విజయం దక్కింది కాబట్టి ఇంకా ఇంకా బాధ్యతతో మెలగాలి. ఇప్పటికే కొన్ని చోట్ల హింసకు దిగుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. గత ఐదు సం.లుగా అనేక ఇబ్బందులు పడి ఉండవచ్చు. ప్రతీకారానికి అనేక మార్గాలు ఉన్నాయి. హింసను ఎన్నుకుంటే వై.సి.పి.కి మనకీ తేడా ఏముంది ? బలవంతంగా లాక్కున్న ఆస్తులను ఎలా వెనక్కు పొందాలో, అక్రమ కేసుల నుండి ఎలా బైటపడాలో ముందు ఆలోచించండి.

అహంకారం తోటి విర్రవీగితే వై.సి.పి , బి.ఆర్.ఎస్ లకు పట్టినగతే కమ్మవారికి , టి.డి.పి కి పడుతుంది. చరిత్రను తిరగ రాయడంలో కమ్మవారు ఎప్పుడూ ముందుంటారు , సమాజం ముందుకు సాగే ప్రతి మలుపు లోనూ కమ్మవారి పాత్ర ఉంటుంది. వసుధా శ్రమించి, వ్యవసాయం ఆధారంగా వృద్ధిలోకి వచ్చిన కమ్మజనులకు పేదల కష్టాలు, కడగండ్లు తెలుసును. అందుకే వేరొకరికి చేయి అందించి సాయం చేయడం కమ్మ సమాజానికి మొదటినుండీ అలవాటుగా మారింది.

నమ్మితే కమ్మవారినే నమ్మాలిరా, అనే నానుడి అందుకే వచ్చింది.అదే రాజకీయంలోనూ ప్రవేశించింది. అనాలోచితంగా , ఆవేశంతో , బాధ్యతా రాహిత్యంగా కొందరు కొన్ని పోస్ట్ లు పెట్టడం వల్ల సమాజంలో కమ్మవారి పట్ల ద్వేష భావం పెరగడానికి , విజృంభించ డానికి అవతలి వారికి అదొక ఆయుధంగా ఉపయోగ పడుతోంది. అలా వారికి అవకాశం ఇవ్వకుండా , యువ కమ్మవారు పెట్టే ప్రతి పోస్ట్ కమ్మవారి గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలి.

మన గొప్పలు మనం చెప్పుకోవడం కాదు , మన చర్యల ద్వారా, చేష్టల ద్వారా, ప్రవర్తన ద్వారా అంతా మెచ్చుకునే విధంగా ఉండాలి. నగరాల నుండి, విదేశాల నుండి తరలి వచ్చి ఓటింగ్ చేయడమే కాక, ఆర్థికంగా కూడా సహకరించి, కొత్త శక్తిని ఇనుమడింప చేసిన మాట వాస్తవం. దానికి అంతా సంతోషించారు. కానీ వచ్చినవారు తిరిగి వెళ్ళక తప్పదు కదా ? గ్రామాల్లో వుండే కమ్మవారి సంఖ్య రోజు రోజుకూ తగ్గిపోతోంది. గ్రామాల్లో మిగిలి ఉన్న వ్యవసాయ దారులైన కమ్మవారు , ముసలి తరం వారు ఇబ్బందులు పడకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత కూడా మనమీదే వుంది. పట్టణ, నగం, విదేశీ వాసులైన యువ కమ్మ సోదరులు ఆవేశంతో పెడుతున్న కొన్ని పోస్టుల వల్ల గ్రామాలలో ఉంటున్న కమ్మవారిపై వత్తిడి పెరిగి అనేక రకాలుగా ఇబ్బందులు పడు తున్నారు. వడ్డున కూర్చున్న వారు, గ్రామాలకు వెలుపుల వుండే వారు ఎన్ని కబుర్లయినా చెబు తారు. పడేవాడికి తెలుస్తుంది బాధ. ఆవేశంతో రెచ్చగొట్టగుండా, రెచ్చిపోకుండా, వివేకంతో, ఆలోచనతో పనులను సాధించుకోవాలి. కావున సోదరులు, పెద్దలైన కమ్మవారు మరింత జాగ రూకతో తమ అస్తిత్వాన్ని కాపాడుకునే దిశలో యువ కమ్మ సోదరులకు దిశా నిర్దేశం చేస్తారని ఆశిస్తూ...

**- వల్లూరుపల్లి ఎల్. ప్రసాద్**

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 12, జూన్ 2024

# రాష్ట్రాలకు పన్నులు పంపిణీ చేసిన కేంద్రం

**ఏపీకి రూ.5,655.72 కోట్లు, తెలంగాణకు రూ.2,937.58 కోట్లు**

దిల్లీ,మహానాడు:
కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు రూ.1,39,750 కోట్ల పన్నులను పంపిణీ చేసింది. అత్యధికంగా ఉత్తరప్రదేశ్‌కు 25,066.88 కోట్లు, బీహార్‌కు 14056. 12 కోట్లు, మధ్యప్రదేశ్‌కు 10,970.44 కోట్లు, పశ్చిమ బెంగాల్‌కు 10,513. 46 కోట్లు విడుదల అయ్యాయి. ఇక ఏపీకి 5655.72 కోట్లు విడుదలవగా, తెలంగాణకు రూ.2937.58 కోట్లు మంజూరు అయ్యాయి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రాలకు ఇప్పటివరకు రూ.2,79,500 కోట్లు పంపిణీ చేసినట్లు కేంద్రం తెలిపింది.





## చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి రజనీకాంత్, చిరంజీవి

ఏపీ సీఎంగా చంద్రబాబు రేపు ఉదయం 11.27 గంటలకు ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ కూడా హాజరుకానున్నారు. ఆయన్ను ప్రత్యేక ఆహ్వానితులుగా రావాలని చంద్రబాబు కోరారు. మరోవైపు టాలీవుడ్ నుంచి మెగాస్టార్ చిరంజీవి కూడా విశిష్ట అతిథిగా రానున్నారు.

## విమాన ప్రమాదంలో మలావీ ఉపాధ్యక్షుడు మృతి

ఆఫ్రికా దేశమైన మలావీ ఉపాధ్యక్షుడు సౌలోస్ చిలిమా విమాన ప్రమాదంలో మరణించినట్లు ఆ దేశ అధ్యక్షుడు లజరాస్ చెక్వీరా టీవీ ప్రకటనలో తెలిపారు. పర్వత శ్రేణుల్లో విమానం కుప్పకూలినట్లు వెల్లడించారు. ఈ ప్రమాదంలో ఆయనతో పాటు మరో 9 మంది మరణించి



నట్లు పేర్కొన్నారు. ప్రతికూల వాతావరణమే ప్రమాదానికి కారణమని తెలుస్తోంది. కొన్ని రోజుల క్రితమే ఇరాన్ అధ్యక్షుడు రైసీ హెలికాప్టర్ ప్రమాదంలో మరణించిన సంగతి తెలిసిందే.

## రెండు రోజుల పాటు ఏపీలో వర్షాలు

గుంటూరు:
ఏపీలోని పలు ప్రాంతాల్లో బుధ, గురువారాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముంది. ఆ మేరకు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఓ ప్రకటన విడుదల చేసింది.

బుధవారంనాడు అల్లూరి సీతారామరాజు జిల్లాలో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల సంస్థ ఎండి రోణంకి కూర్మనాథ్ వెల్లడించారు. అలాగే పార్వతీపురంమన్యం, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి, వైయస్ఆర్, అన్నమయ్య, చిత్తూరు మరియు తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు



కురిసే అవకాశం ఉందన్నారు.

గురువారంనాడు పార్వతీపురంమన్యం, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, అనంతపురం, శ్రీ సత్యసాయి, చిత్తూరు మరియు తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు.

# ఆరు నెలలైనా హామీల అమలేదీ సీఎం గారూ?

**లోక్ సభ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ ను తిరస్కరించారు**

**తక్షణమే హామీల అమలుపై స్పష్టమైన ప్రకటన చేయాలి**

**రుణమాఫీకి డేట్ ఇచ్చినట్లే మిగతా హామీలకు డేట్స్ ఇవ్వాలి**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏలేటి మరో బహిరంగ లేఖ**


హైదరాబాద్, మహానాడు:
సిఎంగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టి ఆరు నెలలైంది.... లోకసభ ఎన్నికల కోడ్ కూడా ముగిసింది ... ఇకనైనా సాకులు మాని, మీరు ఇచ్చిన హామీలను అమలు చేయాలని బీజేపీ శాసనసభాపక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి చేశారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల కోసం కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రధాన హామీలను ఆ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే అమలు చేస్తామని పిసిసి చీఫ్ గా రేంత్ రెడ్డి మాటిచ్చారని, ఇప్పుడు ఆ మాటను మరచిపోయారని గుర్తు చేశారు.

రేవంత్ రెడ్డి సిఎంగా బాధ్యతలు చేపట్టిన 99 రోజులకు పార్లమెంటు ఎన్నికల షెడ్యూలు వెలువడడంతో ఎలక్షన్ కోడ్ కారణంగా హామీల అమలు సాధ్యపడడం లేదని మీరు చెప్పుకుంటూ ఇన్నాల్లు తప్పించుకున్నారు. ఇపుడు ఎన్నికల కోడ్ ముగిసింది. మీరు అధికారంలోకి వచ్చి కూడా ఆరు నెలలైంది. కానీ మీరు ఇచ్చిన 420 హామీల్లో ప్రధాన అంశాలు మాత్రం ఎప్పటి నుంచి అమలు చేస్తారనే స్పష్టత ఇవ్వకపోవడమంటే మీకు ఓట్లు వేసి, అధికారాన్ని అప్పగించిన ప్రజలను మోసం చేయడం కాదా అని ప్రశ్నించారు.

రైతులకు రెండు లక్షల రూపాయల వరకున్న పంటరుణాలను కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 2023 డిసెంబర్ 9వ తేదీనే ఏక కాలంలో మాఫీ చేస్తామన్న మాటను నిలబెట్టుకోకుండా మాట తప్పి అన్నదాతలను మోసం చేశారు. దాంతో లోకసభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోతోందని గ్రహించి ఎలక్షన్ కోడ్ ను ఉల్లంఘిస్తూ రుణ మాఫీ హామీ అమలును ఆగస్టు 15కు వాయిదా వేసి రైతన్నల నమ్మకాన్ని కోల్పోయారు. ఫలితంగా లోకసభ ఎన్నికల్లో కాంగ్రెస్ భంగపడింది.

64 మంది ఎమ్మెల్యేలున్న కాంగ్రెస్ 8 ఎంపీ సీట్లు గెలిస్తే ... ఎనిమిది మంది ఎమ్మెల్యేలున్న బిజెపి కూడా 8 లోకసభ సీట్లను గెలుచుకుంది. అంటే ప్రజలు కాంగ్రెసును తిరస్కరించినట్లే కదా. లోకసభ ఎన్నికలు మీ ప్రభుత్వ వంద రోజుల పాలనకు రెఫరెండం అని మీరే ప్రకటించారు. అంటే ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా మోసం చేస్తున్న మీ ప్రభుత్వాన్ని ప్రజలు ఓడించినట్టే కదా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని నిలదీశారు.

ప్రధానంగా రైతులతో పాటు వ్యవసాయ కార్మికులు, మహిళలు, యువత, నిరుద్యోగుల వంటి పలు వర్గాలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు జాడే కనిపించడం లేదని మహేశ్వర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. వరంగల్ రైతు డిక్లరేషన్, హైదరాబాద్ యూత్ డిక్లరేషన్, చేవెళ్ల ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్, కామారెడ్డి బీసీ డిక్లరేషన్లలో ఇచ్చిన హామీల మాటేంటి. వ్యవసాయం - రైతు సంక్షేమం, నీటిపారుదల, యువత - ఉపాధి కల్పన, విద్యారంగం, వైద్యరంగం, గృహ నిర్మాణం, రెవెన్యూ, పౌరసరఫరాలు, పంచాయతీరాజ్-గ్రామీణాభివృద్ధి, పారిశ్రామిక రంగం, మహిళా శిశు సంక్షేమం, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఈబీసీ వర్గాల సంక్షేమం, కార్మిక వర్గ సంక్షేమాలపై కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ నీటి మూటలేనా ముఖ్యమంత్రి గారూ... ఈ వాగ్దానాలను ఎలా అమలు చేయాలనే అంశంపై సిఎంగా మీరు అధికారులతో కనీస



కసరత్తు కూడా చేస్తున్నట్టు కనిపించడం లేదు. ఇది హామీల ఎగేవత ధోరణి కాదా అని ప్రశ్నించారు.

కాంగ్రెస్ అభయ హస్తం మేనిఫెస్టో ఛాప్టర్ - 2, ఆరు గ్యారంటీల కార్డులో మొదటిది మహాలక్ష్మి స్కీము ... మహిళలకు ప్రతి నెల రూ.2500. రెండో అంశంగా - రైతు భరోసా ప్రతి ఏటా అని హామీ ఇచ్చారు. రైతులకు, కౌలు రైతులకు ఎకరానికి రూ.15 వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు ఇస్తామని హామీ ఇచ్చారు. వీటిని ఎప్పటి నుంచి అమలు చేస్తారు.

వరి క్వింటాలుకు రూ. 500 బోనస్ కేవలం సన్న వడ్లకే అంటూ మెలిక పెట్టి అన్నదాతలను మోసగిస్తున్నారు. ఈ వరికి బోనస్ హామీని బోగస్ చేసిన విధంగానే మిగిలిన వాగ్దానాలను కూడా ఏదో మెలికలు, షరతులు విధించి నీరు గార్చాలని చూస్తే మాత్రం బిజెపి సహించదని, ప్రజల తరపున నిలబడి ఇచ్చిన హామీల అమలుకు పోరాడుతామని మహేశ్వర్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కాంగ్రెస్ అభయ హస్తం మేనిఫెస్టో ఛాప్టర్ - 2, ఆరు గ్యారంటీల కార్డులో ఐదో అంశంగా యువ వికాసం పేరుతో విద్యార్థులకు రూ. ఐదు లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూలు, ఇక ఆరో అంశంగా చేయూత పథకం కింద పించన్లను నెలకు రూ.4000 కు పెంచుతామన్నారు కదా ... మరి ఏమైంది? పాపం వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులంతా తమ పెన్షన్ల మొత్తాన్ని ఎప్పుడు పెంచుతారని నిరీక్షిస్తున్నారు. యువతకు ఇచ్చిన హామీల అమలుపై కూడా అధికారులు, మంత్రులతో సిఎం ఎందుకని కసరత్తు చేయడం లేదు?

నిరుద్యోగ యవతకు 2024 ఫిబ్రవరి ఒకటో తేదీన గ్రూపు వన్ నియామకాలన్నారు. 2024 ఏప్రిల్ ఒకటిన గ్రూపు - 2 నియామకాలన్నారు. ఏమైంది? నిరుద్యోగ భృతి ప్రతి నెలా రూ.4000 ఇస్తామన్నారు. యువ మహిళా సాధికారత పేరుతో 18 ఏళ్లకు పైబడిన వారిలో చదువుకుంటున్న యువతులకు ఉచితంగా ఎలక్ట్రిక్ స్కూటర్లు పంపిణీ చేస్తామన్నారు. మరి వీటి అమలుకు సంబంధించిన కసరత్తేది... అధికారులతో మీటింగులేవి సిఎం . రుణ మాఫీ మాదిరే ఈ హామీలను కూడా ఎప్పటి నుంచి అమలు చేస్తారో ఎందుకు చెప్పడం లేదని ప్రభుత్వాన్ని నిలదీశారు.

వాగ్దానాల అమలు కార్యాచరణపై కసరత్తు లేకపోవడంతో, కాంగ్రెస్ సర్కారు ఇచ్చిన హామీలను ఎగ్గొడుతుందనే అనుమానాలు ప్రజల్లో తలెత్తుతున్నాయి. ప్రజల అనుమానాలు నివృత్తి చేసేలా హామీలను ఎప్పటి నుంచి అమలు చేస్తారో చెప్పాల్సిన బాధ్యతల నుంచి ముఖ్యమంత్రి తప్పించుకోలేరని చెప్పారు.

సీఎం క్యాంప్ ఆఫీసులో ప్రతిరోజు ప్రజా దర్బారు అన్న హామీ అటకెక్కింది. ప్రజా దర్బార్ మొక్కుబడి తంతుగా సాగుతోంది. బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో జరిగిన కాళేశ్వరం కుంభకోణంపై న్యాయవిచారణ జరుగుతోంది, సరే, మరి ధరణి పోర్టల్ ద్వారా అక్రమాలు జరిగాయా లేదా, జరిగితే అందుకు బాధ్యులపై చర్యలేవీ .... పౌర సేవల హక్కుల చట్టం తీసుకొస్తామన్నారు, కానీ దాని ఊసే లేదు. పథకాల అమలు కోసం వాలంటరీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామన్నారు, కానీ అలాంటి కదలికే లేదు.

మీరిచ్చిన 420 హామీల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి వేళ్ల మీద లెక్కించదగిన కొన్నింటిపై మాత్రమే మీ సర్కారు దృష్టి సారించింది. ఇంకా లెక్కకు మిక్కిలి హామీల అమలుపై మీ ప్రభుత్వంలో కదలికే లేదు. ఇది ముమ్మాటికీ ప్రజలను దగా చేయడమే. హామీల అమలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని బిజెపి తీవ్రంగా ఆక్షేపిస్తోందని తెలిపారు.

ఈ అలసత్వాన్నివీడి తక్షణమే హామీల అమలుపై అధికారులతో కసరత్తు మొదలెట్టి, వాగ్దానాల అమలును వెంటనే ప్రారంభించాలని, లేదంటే ఏ యే హామీలను ఎప్పటి నుంచి అమలు చేస్తారో స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేస్తూ ముఖ్యమంత్రికి రాసిన బహిరంగ లేఖను ఈ సందర్భంగా విడుదల చేశారు.

# ప్రజారంజక పాలన అందించాలి

- **రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయి**
- **ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలు పూర్తి చేసేలా పాలన ఉండాలన్నదే ఆకాంక్ష**
- **అపార అనుభవం ఉన్న నాయకుల అవసరం రాష్ట్రానికి ఉంది**
- **ఎన్డీఏ కూటమి ముఖ్యమంత్రి అభ్యర్థిగా చంద్రబాబు నాయుడు పేరును ప్రతిపాదించిన పవన్ కళ్యాణ్**
- **ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన టీడీపీ, జనసేన, బీజేపీ శాసనసభ్యులు**

విజయవాడ, మహానాడు:
'ఐదు కోట్ల మందికిపైగా ఆంధ్రప్రదేశ్ ప్రజలు మన మీద నమ్మకం పెట్టుకున్నారు. కక్ష సాధింపులు, వ్యక్తిగత దూషణలకు ఇది సమయం కాదు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు కోరుకుంటున్న అభివృద్ధిని మనమంతా సమష్టిగా ముందుకు తీసుకువెళ్లాలి. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలి. విద్యా, వైద్యం, ఉపాధి, తాగు, సాగునీరు, శాంతి భద్రతలు... అన్నింటా బలంగా నిలబడతామని చెప్పి అధికారంలోకి వచ్చాం. మేని ఫెస్టోలో ఇచ్చిన మాటలన్నింటినీ ముందుకు తీసుకువెళ్లాల్సిన బాధ్యత మనందరి మీద ఉంది' అని జనసేన పార్టీ శాసనసభ పక్ష నాయకుడు, పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చెప్పారు.

మంగళవారం మధ్యాహ్నం విజయవాడ ఎ కన్వెన్షన్ హాల్లో జరిగిన ఎన్డీయే కూటమి శాసనసభా పక్ష సమావేశంలో చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి అభ్యర్థిగా శ్రీ పవన్ కళ్యాణ్ ప్రతిపాదించారు. టీడీపీ, జనసేన, బీజేపీ శాసన సభ్యులంతా ఆ ప్రతిపాదనకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "ఇలాంటి ఛాలెంజింగ్ సమయంలో సుదీర్ఘ అనుభవం ఉన్న నాయకులు రాష్ట్రానికి కావాలి. నాలుగు దశాబ్దాల అనుభవం, అభివృద్ధి మీద అవగాహన, పెట్టుబడులు తెచ్చే సమర్థత, ప్రతిభ, విదేశాల్లో ఉండే నాయకుల్ని, వివిధ దేశాధినేతల దృష్టిని సైతం తెలుగు రాష్ట్రాల వైపు మళ్లించే సామర్థత ఉన్న చంద్రబాబు నాయుడు నాయకత్వం, అనుభవం అవసరం. అపారమైన అనుభవం మాత్రమే కాదు అయన ధైర్యశాలి కూడా. క్లైమోర్ మైన్స్ పేలి జీపు ఎగిరి కింద పడితే చొక్కా దులుపుకుని వచ్చి రాజకీయం చేసిన వ్యక్తి. సైబరాబాద్



ఉంది అంటే అది చంద్రబాబు నాయుడు దార్శనీకత. ఎన్డీఏ కూటమి తరఫు నుంచి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అభ్యర్థిగా చంద్రబాబు నాయుడు పేరును జనసేన పార్టీ పక్షాన బల పరుస్తున్నామన్నారు.

### మంచి రోజులు వస్తాయని ఆ రోజు చెప్పాను

చంద్రబాబు నాయుడు ఎంతో నలిగిపోయారు. జైల్లో ఆయన్ని చూశాను. భువనేశ్వరి బాధను చూశాను. మీరు కన్నీరుపెట్టవద్దు, మంచి రోజులు వస్తాయని చెప్పాను. వచ్చాయి. మనస్ఫూర్తిగా వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు. అద్భుతమైన పాలన ఇవ్వాలని కోరుకుంటున్నానన్నారు.

విభజన జరిగినప్పటి నుంచి గత దశాబ్దకాలంలో రాష్ట్ర ప్రజలు ఎంతో నలిగిపోయారు. నలిగిపోతున్నారు. గత ఐదేళ్లుగా రాష్ట్రంలో ఉన్న విపత్కర పరిస్థితులు తెలుసు. మనమంతా కలసికట్టుగా చేసిన కృషితో ఎన్డీఏ కూటమి అద్భుత మెజారిటీతో 164 శాసన సభ స్థానాలు దక్కించుకుంది. 21 పార్లమెంటు స్థానాలు గెలుచుకుంది. ఆంధ్రప్రదేశ్ విజయం, జనసేన, టీడీపీ, బీజేపీతో కూడిన ఎన్డీఏ కూటమి సాధించిన విజయం దేశం మొత్తం స్ఫూర్తినిచ్చింది. ఇది ప్రతి ఒక్కరి విజయం. ఒక్క ఓటు చీలకుండా అలయెన్స్ ఎలా ఉండాలో ఆంధ్ర రాష్ట్ర ప్రజలు కలిసి కట్టుగా చూపించారు. 2021 మార్చి 14న ఇప్పటం సభలో ఒకటే తెలిపాను. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలనివ్వను అని. అదే మాట మీద ఉన్నాం. నిలబడ్డాం. ఒడిదొడుకులు ఎదుర్కొన్నాం. తగ్గాం. నిలబడ్డాం. ప్రజల్లో నమ్మకాన్ని పెంచాం. అద్భుత మెజారిటీతో ఈ రోజు ప్రభుత్వాన్ని స్థాపిస్తున్నాం" అన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | బుధవారం 12, జూన్ 2024

# గుంటూరు నుంచి వాహనాల మళ్లింపు

- ప్రమాణస్వీకారం సందర్భంగా ఆంక్షలు
- ఎస్పీ తుషార్ డూండి వెల్లడి



**గుంటూరు:** గన్నవరం సమీపంలోని కేసరపల్లి ఐటీ పార్కు వద్ద ప్రాంగణంలో చంద్రబాబు ప్రమాణస్వీకారానికి ప్రధాని మోదీ హాజరుకానున్న నేపథ్యంలో గుంటూరు జిల్లా నుంచి విశాఖపట్నం వెళ్లే ప్రయాణికులు, ఇతర వాహన దారులకు ఇబ్బందులు తలెత్తకుండా గుంటూరు పట్టణం నుంచి, గుంటూరు జిల్లా పరిధిలో ట్రాఫిక్ మళ్లింపు ఏర్పాట్ల గురించి ఎస్పీ తుషార్ డూండి వెల్లడిర చారు. ప్రమాణస్వీకారం పూర్తయ్యే వరకు గుంటూరు నుంచి విజయవాడ వైపు వెళ్లే హెవీ వాహనాలు, మధ్యతరహా రవాణా వాహనాలు హైవే పైకి అనుమతిం చబోమని వేరే మార్గంలోకి మళ్లిస్తున్నట్లు తెలిపారు.

బుడంపాడు జంక్షన్: గుంటూరు నుంచి విశాఖపట్నం వైపు వెళ్లే వాహనాలు బుడంపాడు జంక్షన్ వద్ద హైవే దిగి తెనాలి, వేమూరు, కొల్లూరు, వెల్లటూరు జంక్షన్, పెనుమూడి బ్రిడ్జ్, అవనిగడ్డ, పామూరు, గుడివాడ, హనుమాన్ జంక్షన్ మీదుగా వెళ్లవలెను.

చెన్నై నుంచి వైజాగ్ వెళ్లే వాహనాలు బుడంపాడు– తెనాలి – వేమూరు – వెల్లటూరు –పెనుమూడి–అవినిగడ్డ– పామర్రు– గుడివాడ –హనుమాన్ జంక్షన్ మీదుగా వైజాగ్ వెళ్లవలెను. చెన్నై వైపు నుంచి బాపట్ల, చీరాల వైపు వెళ్లే అన్ని వాహనాలు గుంటూరు ఏటుకూరు అండర్ పాస్ కింద నుంచి పత్తిపాడు– పర్చూరు– చీరాల– బాపట్ల నుంచి 216 నేషనల్ హైవే మీదుగా వెళ్లాల్సి ఉంది.

– హైదరాబాద్ వైపు వెళ్లు వాహనాల మళ్లింపు: గుంటూరు నుంచి హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలను పేరేచర్ల జంక్షన్ నుంచి సత్తెనపల్లి, పిడుగురాళ్ల మీదుగా హైదరాబాద్ వైపు వెళ్లవలెను. విజయవాడ వైపు అనుమతించబడవు. చెన్నై నుంచి హైదరాబాద్ వెళ్లే వాహనాలు మేదరమెట్ల–అద్దంకి– పిడుగురాళ్ల మీదు గా హైదరాబాద్ వెళ్లవలెను. గుంటూరు నుంచి విజయవాడ వైపు ఎటువంటి వాహనాలు అనుమతించబడవు. చిలకలూరిపేట వైపు నుంచి హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలు చిలకలూరిపేట వై జంక్షన్(గుంటూరు) నుంచి చుట్టుగుంట, పేరేచర్ల మీదుగా వెళ్లాలని సూచించారు. అత్యవసర వాహనాలను ఏ దారి నుంచి అయినా అనుమతించనున్నట్లు తెలిపారు.

# నేడు ప్రమాణం తర్వాత తిరుమలకు చంద్రబాబు

- అక్కడే రాత్రి బస..రేపు శ్రీవారి దర్శనం
- వారంరోజులు సెలవులో ఈవో ధర్మారెడ్డి
- ప్రోటోకాల్ ఏర్పాట్లపై అనుమానాలు



**అమరావతి:** టీడీపీ అధినేత చంద్రబాబు బుధవారం ముఖ్య మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం కుటుంబంతో తిరుమల వెళ్లనున్నారు. ఇదేరోజు రాత్రికి ఆయన తిరుమలలో బస చేసి 13వ తేదీన గురువారం ఉదయం శ్రీవారిని దర్శించు కుంటారు. ఇదిలా ఉంటే టీటీడీ ఈవో ధర్మారెడ్డి వారం రోజులు సెలవు పెట్టాడు. ఆయనకు సీఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్ సెలవు మం జూరు చేశారు. గతంలో చంద్రబాబు ప్రతిపక్ష నేత హోదాలో వచ్చినప్పుడు స్వాగతం పలికిన సందర్భాలు లేవు. ఇప్పుడు సీఎం హోదాలో ప్రోటోకాల్ ప్రకారం దగ్గరుండి దర్శనం ఏర్పాట్లు చేయాల్సి ఉండగా సెలవుపై వెళ్లడం పలు అనుమానాలకు దారితీస్తున్నాయి. తిరుమలలో ఉన్న ఉద్యోగులు, స్థానికులు, వ్యాపారస్తులను ఎన్నో రకాలుగా ఇబ్బంది పెట్టినట్టు ఆయనపై ఆరోపణలు ఉన్నాయి. 20 ఏళ్లుగా తిరుమలలో భక్తులకు సేవలందిస్తున్న సులభ, త్రిలోక్ సంస్థలను తొలగించి వేలాదిమంది కార్మికులను రోడ్డుపై పడేశాడు. దీన్ని వ్యతిరేకిస్తూ కార్మికులు టీటీడీ పరిపాలన భవనం వద్ద ధర్నాలు, నిరసనలు పెద్ద ఎత్తున చేశారు. జగన్మోహన్ రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మాటలే వేదంగా టీటీడీ పరిపాలనను ఈవో నిర్వహించారు. శ్రీవారి నిధులను ప్రైవేట్ బ్యాంకుల్లో నిల్వ చేశారని, బంగారం, విదేశీ కరెన్సీ, శ్రీవాణి నిధులను దుర్వి నియోగం చేశారని గతంలో ప్రతిపక్ష నాయకులు ఆందోళన కార్యక్రమాలు కూడా చేశారు. నూతన ప్రభుత్వం నేపథ్యంలో ఆయనను కొనసాగిస్తారా లేదా వేరొకరి ని నియమిస్తారా అన్నది వేచిచూడాలి.

# విజయం నుంచి ఒక పాఠం నేర్చుకోవాలి

- సుపరిపాలన అందించేందుకు దృష్టిపెట్టాలి
- సబ్‌కా సాత్..సబ్ కా వికాస్ లక్ష్యంతో పనిచేయాలి
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి



**విజయవాడ:** నగరంలోని ఎ కన్వెన్షన్ సెంటర్‌లో ఎన్డీఏ ఎమ్మెల్యేల సమావేశం లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి పాల్గొన్నారు. ముఖ్యమం త్రిగా చంద్రబాబును బలపరిచన అనంతరం ప్రసంగిస్తూ అనూహ్యమైన విజ యాన్ని సాధించాం. గడిచిన ఐదు సంవత్సరాలలో ప్రజలు అనేక ఓడి దుడుకులు ఎదుర్కొన్నారు. ఒక విధ్వంస పాలనతో ఇబ్బందులకు గురయ్యారు. ప్రజా వ్యతిరేక పాలనను అంత మొందించటానికి ప్రజలు ఓటుతో సరైన నిర్ణయం తీసుకున్నారు. విజయం నుంచి మనం కూడా ఒక పాఠం నేర్చుకోవా లి. రాష్ట్రం అభివృద్ధి చేయటానికి కృషి చేయాలి. అధికారంలోకి వచ్చామన్న భావం కంటే ప్రజలకు సరైన సుపరిపాలన అందించే విధంగా ఉండాలి. సబ్ కా సాత్ సబ్ కా వికాస్ లక్ష్యంతో పనిచేయాలి. మూడు పార్టీల ఆవిర్భావం చూస్తే ప్రజల కోసం ఆలోచించే విధానం. అందుకే ఈ మూడు పార్టీల కలయిక అనేది త్రివేణి సంగమం లాంటిది. ప్రజా సంక్షేమ పాలనను ఏ విధంగా అందిం చాలనే దానిపై దృష్టిపెట్టాలని కోరారు.

# అంకితభావంతో ప్రజల మన్ననలు పొందండి

- క్షేత్రస్థాయిలో అధ్యయనంతో పరిష్కార మార్గం
- ట్రైనీ ఐఏఎస్‌లతో డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క



**హైదరాబాద్:** వృత్తిలో అంకితభావంతో పనిచేసి ప్రజల మన్న నలను పొందాలని శిక్షణలో ఉన్న 2023 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సూచించారు. మంగళవారం అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ప్రొబేషనరీ ఐఏఎస్ అధికారులు కలిశారు. డైరెక్టర్ జనరల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ శశాంక్ గోయల్ వారిని పరిచయం చేశారు. శిక్షణలో ఉన్న అధికారులకు కేటా యించిన జిల్లాలు, గత ఎన్నికల్లో వారు నిర్వహించిన విధుల గురించి డిప్యూటీ సీఎంకు వివరించారు. ప్రజలకు సేవతోనే గుర్తింపు దక్కుతుందన్నారు. శిక్షణలో ఉన్న సమయంలో క్షేత్రస్థాయిలోకి వెళ్లి లోతుగా అధ్యయనం చేయడం వల్ల ప్రజల సమస్యలు తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. శిక్షణ అనంతరం తెలుసుకున్న అంశాలను పరిపాలనలో తీసుకునే నిర్ణయాలతో పరిష్కరించడం సులువు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం సెక్రటరీ కృష్ణ భాస్కర్, ఐఏఎస్ కోర్సు డైరెక్టర్ ఉషారాణి, నోడల్ అధికారి పెద్దబోయిన శ్రీనివాస్ పాల్గొన్నారు.

# స్వరూపానంద కబ్జా భూములను స్వాధీనం చేసుకోవాలి

- విశాఖ నకిలీ స్వామిని తక్షణమే అరెస్టు చేయాలి
- తిరుమల, దేవాదాయ శాఖను భ్రష్టు పట్టించాడు
- రాజశ్యామల యాగం పేరుతో ప్యాకేజీలు
- నీ యాగాలు ఫలిస్తే ఇద్దరు సీఎంలు ఎందుకు ఓడారు?
- ఏ ఎండకాగొడుగు పట్టే ఊసరవెల్లి
- ఈరోజు చంద్రబాబుపై ప్రేమ పుట్టిందా?
- స్వామీజీ అవతారం ఎత్తక ముందు ఆయన చరిత్ర ఇది
- జగదాంబ థియేటర్‌లో బ్లాక్ టిక్కెట్లు అమ్మేవాడు
- శారదా పీఠం నకిలీ పీఠం.. దాని ముసుగులో వసూళ్లు
- బ్రాహ్మణ చైతన్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు సిరిపురపు శ్రీధర్‌శర్మ

**అమరావతి:** విశాఖ శారదా పీఠాధిపతి స్వరూపానంద స్వామి ధోరణి చూస్తుంటే ఏ ఎండ కా గొడుగు పట్టేలా ఆయన ప్రకటన ఉందని, దేశంలో ఊసరవెల్లులు కూడా ఆయనను చూసి సిగ్గుపడతారని బ్రాహ్మణ చైతన్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు సిరిపురపు శ్రీధర్‌శర్మ ధ్వజమెత్తారు. ఈ దేశంలో నాలుగు పీఠాలు మాత్రమే ఆదిశంకరాచార్యులు ప్రతిష్ట చేశారు. అయితే విశాఖలో ఉన్న శారదాపీఠం ఒక నకిలీ పీఠం అని, ఆయన ఒక నకిలీ స్వామీజీ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో స్వామీజీ వేషం ఎత్తకముందు స్వరూపానంద జగదాంబ థియేటర్‌లో బ్లాక్ టికెట్లు అమ్మేవాడని, మద్యం తాగి ఎక్కడబడితే అక్కడ పడిపోయేవాడని తెలిపారు. చిన్నగా కాషాయం తొడుక్కుని ఆధ్యాత్మిక వ్యాపారం ప్రారంభించా డని, ఆయన దగ్గర ఎటువంటి మహిమలు లేవన్నారు. కానీ, కొంతమంది జనం, రాజకీయ నాయకులు ఆయనను నమ్మి అధ: పాతాళంలోకి తోసి వేయబ డ్డారన్నారు. అందులో జగన్ ఒకడని, రెడ్డికి ఎప్పటికీ రాజకీయ భవిష్యత్తు లేకుండా రాజ శ్యామల యాగాలు చేశాడని, అమ్మవారు కూడా స్వరూపానంద కు తగిరీతిలో శిక్ష విధించబోతుందని అన్నారు. రాజశ్యామల యాగం పేరుతో తెలుగు రాష్ట్రాల నేతలను ముఖ్యమంత్రి చేస్తానని ప్యాకేజీ మాట్లాడుకుంటారని, యాగాలు ఫలించినట్లయితే ఇరు తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులు మాజీలు ఎందుకయ్యారని ప్రశ్నించారు. వైసీపీకి స్వామీజీ జగన్ బాకాలాగా మారడాన్ని, జగన్‌కు ముద్దులు పెట్టడాన్ని ఏమనాలని ప్రశ్నించారు.



## టీటీడీలో అక్రమాలపై నోరుమెదపలేదేం

జగన్ ప్రభుత్వానికి రాజ గురువు లాగా వ్యవహరించి టీటీడీలో అరాచకాలు, అక్రమాలు జరుగుతుంటే ఒక్కరోజు కూడా నోరు తెరిచిన పాపాన పోలేదని, దేవాదాయ శాఖలో అవినీతి విపరీతంగా జరుగుతుంటే కనీసం మాట్లాడిన దాఖలాలు కూడా లేవు. దేవాదాయశాఖ అర్చకులపై దాడులు జరుగుతుంటే ఒక్క సంఘటనను సాము లోరు ఖండిరచలేదు. రాముని విగ్రహం తల నరికినప్పుడు, రథం తగల పడ్డప్పుడు, దుర్గ గుడిలో వెండి సింహాలు మాయ మైతే స్వామీజీ ఎందుకు పట్టిం చుకోలేదని ప్రశ్నించారు. విశాఖ శారదా పీఠం ఆధ్వర్యంలో కమిషన్ వసూలు చేసుకునే సంస్కృతి మీది కాదా స్వామీజీ, దేవాదా య శాఖ అధికారుల పైరవీలు, కలెక్షన్స్, పైరవీలు మీ పీఠంలో మొన్నటిదాకా తమరు చేయలేదా స్వామీజీ అని ప్రశ్నించారు. ఈ రోజు ప్రజలు జగన్ ప్రభుత్వాన్ని తిరస్కరిస్తే ఇప్పటికిప్పుడు చంద్రబాబు ప్రేమ ఒలకబోసి ఆశీర్వాదాలు దేనికి చెబుతున్నారో ఈ నకిలీ స్వామీజీ ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు.

స్వామి స్వరూపానంద విశాఖ పీఠం వదిలేసి హైద్రాబాద్, రుషికేశ్ ఎందుకు వెళుతున్నారో చెప్పాలని, విశాఖ పీఠాధిపతి భూ అక్రమాలపై ప్రభుత్వం సిట్టింగ్ జడ్జి ద్వారా విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఆ భూములను తక్షణమే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని, పీఠం పేరుతో నేరాలు, ఘోరాలు చేసిన ఈ నకిలీ స్వాములోరుని తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

## నగరపాలక సంస్థ అవినీతిపై

# ఏసీబీ విచారణ కోరతాం

- అవినీతికి పాల్పడిన ఏ ఒక్కరినీ వదిలేదు లేదు
- ఇంకా అధికారం భ్రమలోనే వైసీపీ కార్పొరేటర్లు
- బానిసలుగా ఉండటానికి అధికారులకు సిగ్గులేదా?
- వారి మాటలు వింటే శ్రీకృష్ణజన్మస్థానం తప్పదు
- గుంటూరు జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ల హరి



**గుంటూరు:** నగరపాలక సంస్థ అవినీతిపై ఏసీబీ విచారణ కోరతామని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ల హరి తెలిపారు. అవినీతికి పాల్పడిన ఏ ఒక్కరినీ వదిలే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. మంగళవారం విలే ఖరుల సమా వేశంలో ఆయన మాట్లాడారు. ఇంకా అధికారంలో ఉన్నామన్న భ్రమ లోనే వైసీపీ కార్పొరేటర్లు ఉన్నారని, వాళ్ల కన్నా రాబందులు నయమని మండిపడ్డారు. వైసీపీ నేతల అరాచకాలకు ఇంకా అధికారులు సహకరించడం దుర్మార్గమని ధ్వజమె త్తారు. వైసీపీ నేతలకు బానిసలుగా ఉండటానికి అధికారులకు సిగ్గు లేదా? అని ప్రశ్నించారు. మీరు జీతం తీసుకుంటుంది ప్రజల కష్టారితం అని మరచిపో కండని హితవుపలికారు. అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉండా లని, వైసీపీ నేతల మాటలు వింటే అధికారులకు శ్రీకృష్ణ జన్మస్థానం తప్పదని హెచ్చరించారు. అధికారులు, వైసీపీ నేతలు లంచాలు అడిగినా... బెదిరింపుల కు పాల్పడినా ప్రజలు కూటమి నేతల దృష్టికి తీసుకురావాలని సూచించారు. కొన్ని రోజుల్లో కార్పోరేషన్ పూర్తిస్థాయిలో ప్రక్షాళన జరుగు తుందని వివరిం చారు. చిరు వ్యాపారులను బెదిరించిన అధికారులు, వైసీపీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఇసుక, గనుల తవ్వకాలకు టెండర్లు పిలవాలి

- తక్షణమే వార్షిక క్యాలెండర్ రూపొందించాలి
- ఆదాయం పెంపునకు మార్గాలు అన్వేషించాలి
- నది తీరాల్లో తవ్వకాలపై నివేదిక సిద్ధం చేయాలి
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశం



**హైదరాబాద్:** ఇసుక, వివిధ గనుల తవ్వకాలకు సంబంధించి వార్షిక క్యాలెండర్ రూపొందించి వెనువెంటనే టెండర్లు పిలవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం ఆయన సచివాలయంలో గనుల శాఖ అధికారు లతో సమీక్ష నిర్వహించారు. గత రెండు ఆర్థిక సంవత్సరాలుగా గనుల శాఖలో ఆదాయం తీరును సమీక్షించారు. గతంతో పోలిస్తే గణనీయంగా ఆదాయం పెంచే మార్గాలను అన్వేషించాలన్నారు. మేడిగడ్డ, అన్నారం సుందిళ్ల ప్రాజెక్టుల మరమ్మతుకు భూగర్భం నుంచి త్వరితగతిన ఇసుక తరలించాల్సిన అవసరం ఉంది. సాగునీటి అధికారులు కోరినట్టుగా నాకు సమాచారం ఉంది. ఈ ప్రాజె క్టుల పరిధిలో మరమ్మతులకు ఆటంకం కలగకుండా చూడాలన్నారు. రాష్ట్రం లో నది తీరాల్లో ఇసుక తవ్వకాలకు అవకాశం ఉన్న రీచ్‌లు, టెండర్లు, ఆదా యానికి సంబంధించిన సమగ్ర నివేదిక సిద్ధం చేసుకోవాలని, ఈ అంశంలో సాగునీటి శాఖతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో పలు గ్రానైట్ క్వారీలకు ఫైన్లు వేసి మూసివేశారు. అవి ఎంతవరకు వసూలు చేశారు, ప్రస్తుతం ఆ క్వారీల పరిస్థితిని సమీక్షించాలని సూచించారు.

## గోదావరి తీరం వెంట తవ్వకాలపై నిఘా పెట్టాలి: సీతక్క

పట్టా భూముల పేరిట గోదావరి నది తీరం వెంట విచ్చలవిడిగా ఇసుక తవ్వకాలు జరుపుతున్నారని, వీటిపై నిఘా పెట్టాలని సమావేశంలో పాల్గొన్న మంత్రి సీతక్క అధికారులను కోరారు. ఇసుక రీచ్‌లను ఆయా ప్రాంతాల్లోని మహిళా సంఘా లకు సంఘాలకు కేటాయించడం, వ్యాపారం నిర్వహించేం దుకు వారికి శిక్షణ, బ్యాంకు ద్వారా రుణాలు ఇప్పిస్తే దళారులకు అడ్డుకట్ట వేసి ప్రభుత్వ ఆదాయాన్ని పెంచే అవకాశం ఉంటుందా? అనే అంశం పైన సమగ్ర సర్వే నిర్వహించాలని గనుల శాఖ అధికారులను డిప్యూటీ సీఎం కోరారు. ఇసుక ర్యాంపు నుంచి వినియోగదారునికి చేరే వరకు మధ్యలో దళారీ వ్యవస్థ లేకుండా ప్రణాళికలు రూపొందించు కోవాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ ఖజా నాకు ఆదాయం సమకూర్చడం, ప్రజలకు అందుబాటు ధరలో ఇసుక ఉండాల ని సూచించారు. రాష్ట్రంలో ఎక్కడ కూడా మాఫియా కార్యకలాపాలు, రాష్ట్ర ఖజా నాకు నష్టం జరిగే పనులు జరగకుండా చూడాలని తెలిపారు.

సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఆర్థిక శాఖ జాయింట్ సెక్రెటరీ హరిత, స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# 29 ఏళ్ల తర్వాత మళ్లీ ఇలా!

## బాబుకు దగ్గుబాటి దంపతుల మద్దతు

**అమరావతి:** ఏపీ శాసనసభాపక్ష నేతగా చంద్రబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యా రు. అయితే 29 ఏళ్ల తర్వాత ఓ అరుదైన సన్నివేశం చోటు చేసుకుంది. తొలి సారి చంద్రబాబు సీఎం అయ్యే మందు ఆయన పేరును తోడల్లుడు దగ్గుబాటి వెంకటేశ్వరరావు ప్రతిపాదించారు. తాజాగా ఆయన సతీమణి దగ్గుబాటి పురం ధేశ్వరి మరోసారి చంద్రబాబుకు మద్దతు పలికారు. దీంతో 1995 నాటి పరిణా మాలను టీడీపీ నేతలు గుర్తు చేసుకుంటున్నారు.



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 12, జూన్ 2024



## ఏపీసెట్ ఫలితాలు విడుదల

**విజయవాడ:** ఏపీఈఏపీ సెట్ ఫలితాలను మంగళవారం ఉన్నత విద్యామండలి ప్రిన్సిపల్ సెక్రటరీ జె.శ్యామలరావు విడుదల చేశారు. ఇంజనీరింగ్‌లో 1,95, 092 మంది అర్హత సాధించగా 75.51 శాతం ఉత్తీర్ణత నమోద్కెంది. అగ్రికల్చ రల్ ఇంజనీరింగ్‌లో 70,352 మంది అర్హత సాధించగా 87.11 శాతం ఉత్తీర్ణత నమోద్కెంది. ఇంజనీరింగ్‌లో మాకినేని జిష్ణుసాయి మొదటి ర్యాంక్, మురసాని సాయి యశ్వంత్ రెడ్డి ద్వితీయ ర్యాంక్, భోగలాపల్లి సందీష్ తృతీయ ర్యాంక్ సాధించారు. అగ్రికల్చర్‌లో యెల్లు శ్రీశాంత్ రెడ్డి(తెలంగాణ) మొదటి ర్యాంక్, పూల దివ్యతేజ ద్వితీయ ర్యాంక్, వడ్లపూడి ముకేష్‌చౌదరి తృతీయ ర్యాంక్ సాధించారు.

## జగన్‌కు చంద్రబాబు ఫోన్

**అమరావతి:** ముఖ్యమంత్రిగా తన ప్రమాణ స్వీకారానికి రావాలని వైసీపీ అధినేత జగన్‌ను ఆహ్వానించేందుకు చంద్రబాబు ఫోన్‌లో మాట్లాడేందుకు ప్రయత్నించా రు. అయితే ఆయన అందుబాటులోకి రాలేదు. మరోవైపు చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి దూరంగా ఉండాలని వైసీపీ నిర్ణయించు కున్నట్లు సమాచారం..






## పార్టీ కార్యకర్తకు చంద్రబాబు ఆహ్వానం

**అమరావతి:** సర్పంచ్ ఎన్నికల్లో వైసీపీ దౌర్జన్యాలపై పోరాడిన పుంగనూరుకు చెందిన పార్టీ కార్యకర్త అంజిరెడ్డిని ప్రమాణ స్వీకారానికి చంద్రబాబు ఆహ్వానిం చినట్లు టీడీపీ వెల్లడిరచింది. అందుకు సంబంధించి అంజిరెడ్డి మాట్లాడిన వీడియోను పార్టీ శ్రేణులు ట్రెండ్ చేస్తున్నాయి. వీడియోలో అంజిరెడ్డి మాట్లాడుతూ 'చంద్రబాబు ఆహ్వానాన్ని స్వాగతి స్తున్నా.. సంతోషిస్తున్నా. బుధవారం విజయవాడ వస్తున్నా. ఎన్డీఏ పాలన బాగుండాలని ఆకాంక్షిస్తున్నా. ప్రజలను తన బిడ్డల్లా కాపాడుకునే శక్తి బాబుకే ఉంది' అంటూ సందేశమిచ్చారు.

## తుంగభద్రకు భారీగా వరద నీరు

- 1580.23 అడుగులకు నీటి మట్టం

కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు సాగునీరందిస్తోన్న తుంగభద్రకు భారీగా వరద చేరుతోంది. జలాశయం ఎగువ ప్రాంతాల్కెన అగుంబె, వర్నాడు,



ఖుదరేముఖ తదితర ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తుండడంతో తుంగ, భద్ర నదులకు అధిక స్థాయిలో వరద నీరు వచ్చి చేరుతోంది. ప్రస్తుతం జలాశ యం నీటి మట్టం 1580.23 అడుగులకు చేరుకుంది. 4,817 క్యూసెక్కుల వరద నీరు వచ్చిచేరుతోందని, ప్రస్తుతం జలాశయంలో 4.58 టీఎంసీల వరద నీరు నిల్వ ఉన్నట్లు జలాశయం అధికారులు తెలిపారు.

### మహిళలకు ఉచిత బస్సు

## ప్రయాణంపై నివేదిక

**అమరావతి:** రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలుకు సంబంధించి ఆర్టీసీ అధికారులు ప్రాథమిక నివేదిక సిద్ధం చేశారు. అందుకోసం తెలంగాణ, కర్ణాటకలో అనుసరిస్తున్న విధానాలను పరిశీలించారు. తెలంగాణ లో అనుసరిస్తున్న విధానమే ఏపీలో అమలు చేయనున్నారు. అయితే



కొత్త జిల్లాల పరిధిలోపే పరిమితి ఉంటుందా? ఉమ్మడి జిల్లాల పరిధిలోపు ప్రయాణానికి అనుమతి స్తారా? లేక లేక రాష్ట్రమంతా అవకాశం కల్పిస్తారా? అన్నది ఎన్డీఏ ప్రభుత్వం నిర్ణయించనుంది. దీనిపైన చంద్రబాబు ప్రమాణస్వీకారం అనంతరం ప్రకటన వెలువడే అవకాశం ఉందంటున్నారు.

## ప్రత్యేక హెూదాకు ప్రయత్నించండి

- చంద్రబాబుకు శైలజానాథ్ వినతి



**అనంతపురం:** పీసీసీ మాజీ అధ్యక్షుడు సాకే శైలజానాథ్ కాబోయే ముఖ్యమం త్రి చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. ఏపీకి ప్రత్యేక హెూదా సాధించడానికి టీడీపీకి ఇదొక మంచి అవకాశమని పేర్కొన్నారు.

కేంద్రంలో బీజేపీకి మెజార్టీ సీట్లు లేనందున టీడీపీ మద్దతు కీలకమైనందున రాష్ట్రానికి అధిక మొత్తంలో నిధులు తీసుకొచ్చి యుద్ధ ప్రాతిపదికన పెండిరగ్‌లో ఉన్న ప్రాజెక్టులు అన్నింటిని పూర్తిసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా నని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో మూడు కాళ్ల మీద ఉన్న బీజేపీకి నాలుగవ కాలు టీడీపీ ఉన్నందున ఏపీకి ప్రత్యేక హెూదా తీసుకురావాలని, విశాఖ ఉక్కు కర్మాగారం అమ్మకుండా ఆపాలని కోరారు.

## కేంద్రమంత్రులను కలిసిన పెమ్మసాని

- కమ్యూనికేషన్, గ్రామీణాభివృద్ధి మంత్రులతో భేటీ
- నేడు సహాయ మంత్రిగా బాధ్యతల స్వీకరించనున్నట్లు వెల్లడి

**దిల్లీ:** ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమం ముగిసిన అనంతరం కేంద్ర సహాయ మంత్రిగా పూర్తిస్థాయి బాధ్యతలు తీసుకోనున్నట్లు కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ, గ్రామీణాభివృద్ధి మంత్రి శివరా జ్‌సింగ్ చౌహన్, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి, కమ్యూని కేషన్స్ శాఖ కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య ఎం.సింధియాను ఢిల్లీలో పెమ్మసాని మంగళవారం విడివిడిగా కలిశారు. తమను కలిసేందుకు వచ్చిన పెమ్మసానిని ఇద్దరు కేంద్ర మంత్రులు ఆత్మీయంగా ఆహ్వానించారు. వారికి పుష్పగుచ్ఛం ఇచ్చిన అనంతరం పెమ్మసాని శాలువాతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇద్దరిని కలుసుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. ఆంధ్రప్ర






దేశ్‌లోని గ్రామీణ సమస్యలపై త్వరలోనే పూర్తి వివరాలు అందజేస్తానని, అలాగే గ్రామీణాభివృద్ధితో పాటు కమ్యూనికేషన్స్, గుంటూరు పార్లమెంట్ పురోగతి దిశగా పనిచేస్తానని తెలిపారు. పెమ్మసానితో పాటు ఆయన సతీమణి పెమ్మసాని శ్రీరత్న కూడా ఉన్నారు.

## రాష్ట్రంలో కొత్త పరిశ్రమల స్థాపనకు కృషి

- గత ఐదేళ్ల ఏపీలో అభివృద్ధే లేదు
- కేంద్ర సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస్‌వర్మ

**భీమవరం:** గత ఐదేళ్లలో ఏపీలో ఒక్క కొత్త పరిశ్రమ కూడా రాలేదని కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ సంయుక్త మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ అన్నారు. ఇవాళ ఢిల్లీ నుంచి రాజమండ్రి విమానాశ్రయానికి చేరుకున్న ఆయన అక్కడి నుంచి రోడ్డు మార్గంలో భీమ వరం చేరుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ మూడోసారి ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మోదీ మంత్రివర్గంలో నాకు అవకాశం ఇవ్వడం చాలా అదృష్టంగా భావిస్తున్నానని తెలి పారు. కేంద్రం తనకిచ్చిన మంత్రి పదవికి న్యాయం చేస్తామని చెప్పారు. రాష్ట్రం లో గత ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్‌లో ఒక్క కొత్త పరిశ్రమ కూడా రాలేదని, ఇతర రాష్ట్రాలకు తరలి పోతున్నాయన్నారు. దీనికి మంచి ఉదాహరణ అమర రాజా బ్యాటరీస్ అన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి కాగానే రాష్ట్రంలో కొత్త పరిశ్ర మలు పెట్టాలనుకునే వారికి భరోసా ఇవ్వాలని కోరారు. పరిశ్రమలు ఏర్పాటు



చేసే వారికి త్వరితగతిన అనుమతులు ఇవ్వాలని సూచిం చారు.కర్ణాటక మంత్రి కుమారస్వామితో కలిసి రాష్ట్రంలో కొత్త పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తానని తెలిపారు.





## సభా వేదికను పరిశీలించిన టీడీపీ నేతలు

- ప్రమాణస్వీకార ఏర్పాట్ల పరిశీలన
- రాజేంద్రప్రసాద్‌కు పీఆర్ చాంబర్ సన్మానం

**గన్నవరం:** కేసరపల్లి గ్రామంలో చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేస్తున్న సంద ర్భంగా సభా వేదికను నందమూరి రామకృష్ణ, టీడీ జనార్దన్, వై.వి.బి.రాజేంద్ర ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ కార్యక్ర మానికి లక్ష మంది పైగా హాజరవుతారని, ఇబ్బందులు లేకుండా అన్ని రకాలు గా ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా అనంతపురం జిల్లా, చిత్తూరు జిల్లా పంచాయతీరాజ్ చాంబర్ నాయకులు ఆయనను సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి వేరంకి గురుమూర్తి, సగర సాధికార రాష్ట్ర కన్వీనర్ జంపన వీర శ్రీనివాస్, మైనార్టీ సెల్ స్టేట్ సెక్రటరీ, బీసీ సెల్ స్టేట్ సెక్రటరీ రాజులపాటి ఫణి, ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చాం బర్ నాయకులు బిర్రు ప్రతాప్‌రెడ్డి (కర్నూలు జిల్లా), చుక్కా ధనుంజయ యాదవ్ (చిత్తూరు జిల్లా), చింతకాయల ముత్యాలరావు (విశాఖ), ఎండి ఇస్మాయిల్ (అనంతపురం జిల్లా), దేగల కృష్ణమూర్తి (అనంతపురం), కుప్పాల మురళి (చిత్తూరు జిల్లా), వి.వి.చౌదరి (తూర్పుగోదావరి జిల్లా), కొప్పాల సుబ్బ య్య (కడప జిల్లా) తదితరులు పాల్గొన్నారు.

- ప్రజలకు మేలు చేసే ప్రభుత్వం రావడం ఆనందంగా ఉంది
- ప్రముఖ పారిశ్రామికవేత్త బోడేపూడి వెంకట సుబ్బారావు
- సిబ్బంది సమక్షంలో ఘనంగా బీఎస్ఆర్ జన్మదిన వేడుకలు





## టీడీపీ కూటమి గెలుపు కోసం శ్రమించాం..

**గుంటూరు:** ప్రజలకు మేలు చేసే ప్రభుత్వం రావాలన్న తన కోరిక ఈ ఎన్నికల్లో కూటమి గెలుపుతో తీరిందని ప్రముఖ పారిశ్రామికవేత్త, బీఎస్ఆర్ మోడ్యులర్స్ ఇండస్ట్రీస్ అధి నేత, మహానాడు మీడియా చైర్మన్ బోడేపూడి వెంకట సుబ్బారావు (బీఎస్ఆర్) చెప్పారు.

మంగళవారం గుంటూరు ఆటోనగర్‌లోని బీఎస్ఆర్ మోడ్యులర్ ఇండస్ట్రీస్ ప్రాంగణంలో బీఎస్ఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీఎస్ఆర్ నేతృత్వంలో వివిధ సంస్థల సిబ్బంది సమక్షంలో కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. వేడుకలకు హాజరైన పలువురు ప్రముఖులు శాలువాలు కప్పి బొకేలు, జ్ఞాపికలు బహూకరించారు. ఈ సందర్భంగా బీఎస్ ఆర్ మాట్లాడుతూ తమ సంస్థలో పనిచేసే



ప్రతిఒక్కరి శ్రమ వల్లే తమ రంగంలో ది బెస్ట్‌గా నిలవగలుగుతున్నామని, అందుకు ముందుగా సిబ్బందికి ధన్యవాదాలు చెబుతు న్నానన్నారు.

అలాగే శ్రమ విలువ తెలిసిన వ్యక్తిగా తమ సిబ్బందికి పీఎఫ్, ఈఎస్ఐ, లీవ్ ఎన్ క్యాష్‌మెంట్, పెన్షన్ సదుపాయం కల్పిస్తున్నా మని, వచ్చే లాభాల్లో బెనిఫిట్స్‌ను కూడా పంచడం జరుగుతుందని ప్రకటించారు. రాష్ట్రంలో ప్రజ లకు మేలు చేసే ప్రభుత్వం రావా లన్న లక్ష్యంతో టీడీపీ కూటమి గెలుపు కోసం తాము పెద్దఎత్తున పనిచేశామని, ఈ విజయం ఎంతో సంతోషా న్నిచ్చిం దని తెలిపారు.

10

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 12, జూన్ 2024

## న్యూ ఏజ్ కమర్షియల్ యాక్షన్, క్లైమాక్స్ 'హరోం హర'

**- డైరెక్టర్ జ్ఞానసాగర్ ద్వారక**



హీరో సుధీర్ బాబు మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'హరోం హర'. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుమంత్ జి నాయుడు గ్రాండ్‌గా నిర్మించిన ఈ ఇంటెన్స్ యాక్షన్ థ్రిల్లర్‌కి సెహరి ఫేమ్ జ్ఞానసాగర్ ద్వారక దర్శకత్వం వహించారు. ఇప్పటికే విడుదలైన సాంగ్స్ చార్ట్ బస్టర్ హిట్స్ గా అలరిస్తున్నాయి. టీజర్, ట్రైలర్ ట్రెమండస్ రెస్పాన్స్ తో హ్యూజ్ హైప్ క్రియేట్ చేశాయి. జూన్ 14న హరోం హర గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో డైరెక్టర్ జ్ఞానసాగర్ ద్వారక విలేకరుల సమావేశంలో మూవీ విశేషాలని పంచుకున్నారు. సెహరి సినిమాని సుధీర్ గారి వైఫ్ చూడటం, డైరెక్టర్‌ని కలవమని సజెస్ట్ చేయడం, అదే టైంలో నేను హీరోగారి మ్యానేజర్ ని అప్రోజ్ అవ్వడం, స్టోరీ పిచ్ చేయడం జరిగింది. ఫస్ట్ సిట్టింగ్ లోనే సుధీర్ ఓకే చేశారు. ఇందులో చాలా యాక్షన్ సీన్స్ వుంటాయి. అవి ఎలా వర్క్ అవుట్ చేయాలనే దానిపై మాట్లడుకున్నాం. ప్రొడ్యూసర్ సుమంత్ నా ఫ్రెండ్. ఇదే సమయంలో తను ఫోన్ చేసి ఏం చేస్తున్నానని అడిగారు. 'సుధీర్ గారితో డిస్కర్షన్ జరుగుతుందని చెప్పాను. మనం చేద్దామని చెప్పారు. అలా సినిమా మొదలైయింది. ఈ సినిమా ప్రీ ప్రొడక్షన్ చాలా ఇంటెన్స్ గా చేశాం. పిరియాడిక్ ఫిల్మ్ ఇది. ప్రొడక్షన్ డిజైన్, లోకేషన్స్, కాస్ట్యూమ్స్ ఇలా అన్నిట్లో చాలా ఎఫర్ట్ పెట్టాం. దాదాపు ఆరు నెలలపాటు ప్రీప్రొడక్షన్ చేశాం. ట్రైలర్ చెప్పాం. ఇదొక అండర్ డాగ్ స్టోరీ. కుప్పంలో ల్యాబ్ అసిస్టెంట్ గా పని చేసే సుబ్రహ్మణ్యం మామూలు కుర్రాడు. తను గన్ మేకింగ్ లో ఇన్వాల్ అయి పవర్ ఫుల్ సుబ్రహ్మణ్యగా ఎలా ఎదిగాడనేది థ్రెడ్. దీంతో పాటు చాలా థ్రెడ్స్ వున్నాయి. ఇందులో స్పిర్చువల్ ఎలిమెంట్ కూడా వుంది. హరోం హర మేకింగ్ లో కూడా మేము ప్రతి లొకేషన్ లో నెమలి చూశాం. అదొక పాజిటివ్ సైన్. కర్నాటకలో దాదాపు 17 డిఫరెంట్ లోకేషన్స్ లో షూట్ చేశాం. ప్రతి లొకేషన్‌కి నెమలి వచ్చేది. హైదరాబాదులో షూట్ చేసిన లోకేషన్స్ లో కూడా నెమలి వచ్చేది. సుబ్రహ్మణ్య స్వామికి నేను పెద్ద భక్తుడిని. ఈ సినిమాకి హరోం హర అనే టైటిల్ పెట్టాం. ఇందులో హీరో పేరు కూడా సుబ్రమణ్యం. సుబ్రహ్మణ్య స్వామి ఆశీస్సులు వున్నాయని నమ్ముతున్నాను. కొన్ని ఆర్టికల్స్ వున్నాయి. ఓ కామన్ మ్యాన్ గన్ తయారు చేశాడనే ఆర్టికల్ చదివాను. అయితే అది సినిమా కథకి సరిపోదు. దీని కోసం నా నేటివిటీ రూట్స్ లో ఏం చేయాలో అవన్నీ చేశాను. మాది కుప్పం పక్కన ఓ చిన్న వూరు. ఆ మట్టి వాసన కనిపించేలా కేర్ తీసుకున్నాం. కుప్పం తమిళనాడు, కర్నాటక బోర్డర్స్ లో వుంటుంది. అక్కడ మిక్స్ కల్చర్ వుంటుంది. అక్కడ సుబ్రహ్మణ్య స్వామిని బాగా కొలుస్తారు. అవన్నీ ఇందులో ఎక్స్ ఫ్లోర్ చేశాం. ఇందులో మాస్ ఎలిమెంట్స్, ఎలివేషన్స్ అన్నీ వుంటాయి. సినిమా చాలా ఆర్గానిక్ గా వుంటుంది. ఈ సినిమా యాక్షన్ లవర్స్ కి, మాస్ ఆడియన్స్ కి, సినిమాని ఇష్టపడే ప్రేక్షకులు అందరికీ నచ్చుతుంది. టెక్నికల్ గా చాలా బావుంటుంది. ప్రత్యేకంగా పార్ట్ 2 ని స్క్రీన్ మీద వేయడం నాకు ఇష్టం లేదు. ఈ సినిమాని చాలా హై తో ఎండ్ చేశాం. సినిమా చూసిన తర్వాత ఆడియన్సే పార్ట్ 2 కావాలని అడుగుతారనే నమ్మకం వుంది. నాకు ఇష్టమైన జోనర్ ఇది. అయితే ఫస్ట్ సినిమాకే ఇలాంటి కథ చెబితే అంత ఈజీగా యాక్సప్టెన్సి రాదు. అందుకే ఈ కథ నా దగ్గర ఉన్నప్పటికీ తొలి సినిమాగా లవ్ స్టోరీ సెహరి చేయడం జరిగింది. హరోం హర మై కైండ్ అఫ్ ఫిల్మ్.

## రవితేజ 75వ చిత్రం ప్రారంభం



మాస్ మహారాజా రవితేజ ఎందరో ఔత్సాహిక దర్శకులకు, నటీనటులకు స్ఫూర్తి. తన ప్రత్యేకమైన కామెడీ టైమింగ్, మాస్ యాటిట్యూడ్, విలక్షణమైన డైలాగ్ డెలివరీతో ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. స్వయంకృషితో స్టార్‌గా ఎదిగిన రవితేజ, యువ ప్రతిభను ప్రోత్సహించడంలో ఎప్పుడూ ముందుంటారు. అలా యువ దర్శకులతో పని చేసి పలు బ్లాక్ బస్టర్ చిత్రాలను, గుర్తుండిపోయే పాత్రలను అందించారు. తెలుగు చిత్రసీమలో అత్యంత విజయవంతమైన నిర్మాణ సంస్థల్లో ఒకటైన సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్‌తో కలిసి రవితేజ 75వ చిత్రాన్ని ప్రొడక్షన్ నంబర్ 28 గా నిర్మిస్తోంది. యువ రచయిత భాను బోగవరపు ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. మాస్ మహారాజా రవితేజ పేరు వినగానే గుర్తొచ్చేది మాస్, కామెడీ. తనదైన మాస్ యాటిట్యూడ్, కామెడీ టైమింగ్ తోనే ఆయన ఎందరో అభిమానులను సొంతం చేసుకున్నారు. ఇప్పుడు రవితేజ తన 75వ చిత్రంలో హాస్యంతో కూడిన మాస్ పాత్రలో కనిపించనున్నారని చిత్రబృందం వెల్లడించింది. వినోదంతో కూడిన పూర్తిస్థాయి మాస్ పాత్రలో రవితేజను చూడాలని అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రంతో అభిమానుల కోరిక నెరవేరుతుందని చిత్ర బృందం హామీ ఇచ్చింది.

బ్లాక్ బస్టర్ చిత్రం 'వాల్తేరు వీరయ్య'కి మాటల రచయితగా, మరో బ్లాక్ బస్టర్ 'సామజవరగమన'కు కథ, స్క్రీన్‌ప్లే రచయితగా పని చేసి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు భాను బోగవరపు.

నందమూరి బాలకృష్ణ కథనాయకుడిగా తెరకెక్కుతోన్న సంభాషణలు అందిస్తున్నారు. ఇలా రచయితగా అనతి కాలంలోనే తనదైన ముద్ర వేసిన భాను బోగవరపు, ఇప్పుడు రవితేజ కెరీర్‌లో ఓ మైలురాయి లాంటి ఈ చిత్రంతో దర్శకుడిగా మారుతున్నారు. ఈ చిత్రంతో అదిరిపోయే మాస్ ఎంటర్‌టైనర్‌ను అందించడానికి సిద్ధమవుతున్నారు.

## బేబి స్థాయిలో "నేను-కీర్తన"
## మంచి బ్లాక్ బస్టర్ కావాలి!

చిమటా రమేష్ బాబు హీరోగా, స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన "నేను కీర్తన" ఘన విజయం సాధించాలని ఆకాంక్షించారు సంచలన దర్శకుడు - నిర్మాత సాయి రాజేష్.



ఈ చిత్రంలోని "సీతాకోకై ఎగిరింది మనసే" గీతం లిరికల్ వీడియోను విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ... "నేను - కీర్తన"లో సక్సెస్ కళ కనబడుతోంది. కులుమనాలిలో చిత్రీకరించిన పాట చాలా బాగుంది. చిమటా రమేష్ బాబుకి దర్శకుడిగా, హీరోగా ఉజ్వల భవిష్యత్ ఉందనిపిస్తోంది" అన్నారు.

చిమటా ప్రొడక్షన్స్ పతాకంపై చిమటా రమేష్ బాబు ("సి. హెచ్. ఆర్")ను దర్శకుడిగా పరిచయం చేస్తూ... చిమటా రమేష్ బాబు (సి. హెచ్. ఆర్) - రిషిత - మేఘన హీరోహీరోయిన్లుగా... చిమటా జ్యోతిర్మయి (యు.ఎస్.ఎ) సమర్పణలో చిమటా లక్ష్మికుమారి నిర్మించిన చిత్రం "నేను-కీర్తన" ."ఎంతో బిజీ షెడ్యూల్ లో సైతం తమ కోసం సమయాన్ని కేటాయించిన సాయి రాజేష్ కు హీరో కమ్ డైరెక్టర్ చిమటా రమేష్ బాబు కృతజ్ఞతలు తెలిపారు. "నేను - కీర్తన" చిత్రాన్ని అతి త్వరలో ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నామని" చిత్ర కథానాయకుడు - దర్శకుడు చిమటా రమేష్ బాబు అన్నారు. మల్టీ జోనర్ ఫిల్మ్ గా తెరకెక్కి సెన్సార్ సహా అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని ఫస్ట్ కాపీతో సిద్ధంగా ఉన్న "నేను కీర్తన" చిత్రానికి బిజినెస్ పరంగానూ మంచి క్రేజ్ ఏర్పడింది. కులుమనాలిలో చిత్రీకరించిన పాటలతోపాటు... ఆరు రోప్ ఫైట్స్ ఈ చిత్రానికి ప్రత్యేక ఆకర్షణలుగా నిలుస్తాయని చిత్రబృందం చెబుతోంది. ఈ చిత్రం విడుదల తేది అతి త్వరలో ప్రకటించనున్నారు.




## 'దేవకీ నందన వాసుదేవ' షూటింగ్ పూర్తి

సూపర్ స్టార్ కృష్ణ మనవడు, సూపర్ స్టార్ మహేష్ బాబు మేనల్లుడు అశోక్ గల్లా తన సెకండ్ మూవీ 'దేవకి నందన వాసుదేవ'లో మాస్, యాక్షన్-ప్యాక్డ్ పాత్రలో కనిపించనున్నారు. గుణ 369 ఫేమ్ అర్జున్ జంధ్యాల దర్శకత్వం వహించిన ఈ చిత్రం డివైన్ ఎలిమెంట్స్ తో కూడిన ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్‌టైనర్. హనుమాన్ ఫేమ్ క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ ఈ చిత్రానికి కథ అందించారు. ప్రముఖ రచయిత సాయి మాధవ్ బుర్రా డైలాగ్స్ రాస్తున్నారు. లలితాంబిక ప్రొడక్షన్స్‌లో ప్రొడక్షన్ నెం. 1గా ఎన్ఆర్ఐ (ఫిలిం డిస్ట్రిబ్యూటర్) సోమినేని బాలకృష్ణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. నల్లపనేని యామిని సమర్పిస్తున్నారు. తాజాగా ఈ చిత్రం షూటింగ్ పూర్తయింది. ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదలై టీజర్ గ్లింప్స్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. సెన్సేషనల్ కంపోజర్ భీమ్స్ సిసిరోలియో ఈ సినిమాకి బ్లాక్ బస్టర్ అల్బం ఇచ్చారు. ఇప్పటికే విడుదలైన ఏమయ్యిందే, జై బోలో సాంగ్స్ చార్ట్ బస్టర్ హిట్స్ గా అలరించి మంచి బజ్ ని క్రియేట్ చేశాయి. రసూల్ ఎల్లోర్‌తో పాటు ప్రసాద్ మూరెళ్ల ఈ చిత్రానికి డీవోపీగా పని చేస్తున్నారు. టాప్ ప్రొడక్షన్ వాల్యూస్‌తో చాలా గ్రాండ్‌గా ఈ చిత్రం రూపొందుతోంది. ఈ చిత్రానికి తమ్మిరాజు ఎడిటర్.

## యేవమ్ డిఫరెంట్ థ్రిల్లర్



చాందిని చౌదరి, వశిష్ట సింహా, భరత్‌రాజ్,ఆషు రెడ్డి ముఖ్యతారలుగా రూపొందుతున్న చిత్రం యేవమ్. ప్రకాష్ దంతులూరి . దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రానికి నవదీప్, పవన్ గోపరాజు నిర్మాతలు. ఈ నెల 14న చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రం ప్రీరిలీజ్ వేడుక సోమవారం హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మాస్ కదాస్ విశ్వక్‌సేన్, దర్శకుడు సందీప్‌రాజ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విశ్వక్‌సేన్ మాట్లాడుతూ హీరో నవదీప్ యాక్టింగ్ చేస్తే రొమాన్స్ ఎక్కువ, నిర్మాతగా చేస్తే వాయిలెన్స్ ఎక్కువ అని అర్థమైంది. ఈ సీస్పెస్ అనే సంస్థతో నిర్మాతగా టాలెంట్ యంగ్ పీపుల్‌కు నవదీప్ మంచి ఫ్లాట్‌ఫామ్ క్రియేట్ చేశాడు. సాధారణంగా అందరూ సినిమాలు చేసిన తరువాత అందరూ ఆ సినిమాలోని చాలా తక్కువ మందితో టచ్‌లో వుంటారు. ఇక నేను నటించి రెస్పెక్ట్ చేసే వాళ్లలో చాందిని చౌదరి ఒకరు. టెన్షన్ పడే క్యాండేట్ చాందిని. ఈ సినిమాతో చాందిని కి ఆ భయం పోయింది. ఈ సినిమా ద్వారా ఫీమేల్ సంగీత దర్శకురాలు, ఫీమేల్ ఎడిటర్, ఫీమేల్ ఓరియెంటెడ్ చిత్రానికి పనిచేయడం చాలా ఆనందంగా వుంది. అన్ని రంగాల్లో అమ్మాయిలు వుండాలనేది నా కోరిక. ఈ టీమ్‌ను చూస్తుంటే ముచ్చటేసింది. తప్పకుండా ఈ చిత్రం అందరికి మంచి బ్రేకనివ్వాలి అన్నారు. దర్శకుడు ప్రకాష్ దంతులూరి మాట్లాడుతూ నా కథను, నా పాత్రను నమ్మి ఈ సినిమా చేసింది చాందిని. నాకు ఈ సినిమా విషయంలో నవదీప్ సపోర్ట్ వుంది. ప్రతి విషయంలో ఆయన నాతో వున్నాడు. ఈ సినిమా చూసి సందీప్‌రాజ్ ఇచ్చిన ఫీడ్‌బ్యాక్ మాలో ధైర్యాన్ని నింపింది. కీర్తన్ నేపథ్య సంగీతం ఈ చిత్రానికి ఎంతో ప్లస్ అవుతుంది. ఈ సినిమా నటీనటులు, సాంకేతిక నిపుణులు నేను ఊహించిన దానికంటే బెటర్ అవుట్‌పుట్ ఇచ్చారు. అందరి సహకారంతో ఓ మంచి సినిమా తీశాం. ఇదొక ఇంట్రెస్టింగ్ ఎంటర్‌టైనింగ్ థ్రిల్లర్. తప్పకుండా అందరికి నచ్చుతుందే నమ్మకం వుంది అన్నారు.



### వైభవంగా అర్జున్ కుమార్తె
## వివాహం

యాక్షన్ కింగ్ అర్జున్ కుమార్తె ఐశ్వర్య వివాహం నిన్న జూన్ 10 న చెన్నైలోనీ అంజనాసుత శ్రీ యోగంజనేయస్వామి మందిరంలో వైభవంగా జరిగింది. ప్రముఖ తమిళ కమెడియన్ తంబి రామయ్య కుమారుడు ఉమాపతితో ఈ వివాహ వేడుక జరిగింది. జూన్ 7న హల్ది కార్యక్రమంతో ఈ పెళ్లి వేడుక ప్రారంభమై, జూన్ 8 సంగీత్ కార్యక్రమం జరుపుకుని, జూన్ 10 న ఉదయం 9 to 10 గంటల మధ్యలో సినీ ప్రముఖుల సమక్షంలో వైభవంగా వివాహమహోతవం జరిగింది. కాగా రిసెప్షన్ జూన్ 14న చెన్నయ్ లీలా ప్యాలెస్‌లో గ్రాండ్‌గా జరగనుంది.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144